

7వ పేజీలో...

## భూమి సమస్యలకు కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం

**భూ భద్రత, భూ హక్కుల రక్షణ తో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం**

మధిరలో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 24, ఏప్రిల్ 2025 16 పేజీలు

## నాడు కాంగ్రెస్ జెండాలకు పాతర

# బీఆర్ఎస్‌ది నాడొక నీతి నేడొక నీతి



**వివాదాల్లేవ్, కక్ష సాధింపులు అంతకన్నా లేవ్**

**రాజనీతజ్ఞుడిగా మంత్రి తుమ్మల**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విపక్షాలకు చెందిన జెండాలు, ప్లెక్సీలు, హోర్డింగ్‌లను ఏర్పాటు చేసిన క్షణాల్లో తొలగించేవారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ జెండాలనే కాదు కనీసం కరపత్రాలు పంపిణీ చేయనిచ్చేవారు కాదు. కూడళ్లలో కూర్చొని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరుపై చర్చించుకొనే భావ స్వేచ్ఛ కూడా ఉండేది కాదు. బీఆర్ఎస్‌లోని ప్రత్యర్థి వర్గీయులు ఏ స్థాయిలో ఉన్న వారి కటౌట్లను సైతం తొలగించి ఏకచత్రాదిపత్యాన్ని, నియంతృత్వ పోకడలను కొనసాగించారు. నేడు

2వ పేజీలో...



# టార్గెట్.. కర్రె గుట్టలు

## "గుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు

చర్ల : ఏప్రిల్ 23, ( ప్రభాతవార్త )

తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఆందోళన నెలకొంది. ములుగు జిల్లాలోని కర్రెగుట్టలలో మావోయిస్టులు అగ్రనేతలు ఉన్నారన్న పక్క సమాచారంతో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఆపరేషన్ కగార్ లో భాగంగా టార్గెట్ కర్రెగుట్టలు

16 లో..



- మావోయిస్టు స్థావరాలే లక్ష్యంగా బాంబు దాడులు
- డ్రోన్లు హెలికాప్టర్లలో రాకెట్ లాంఛర్లుతో దాడి
- నిమిషానికో బాంబు పేల్చుతున్న భద్రతా బలగాలు
- రణరంగంగా మారిన కర్రె గుట్టలు
- భద్రతా వలయంలో దండకారణ్యం
- 4 వేల మందితో ముప్పేట దాడి
- గుట్టలను చుట్టుముట్టిన జవాన్లు
- ఛత్తీస్‌గఢ్, తెలంగాణాకు రాకపోకలు నిలిపివేత
- మీడియా పై ఆంక్షలు
- భయాందోళనతో వణుకుతున్న ఛత్తీస్‌గఢ్ పల్లెలు...



8వ పేజీలో...

## సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ

# లోగో ఆవిష్కరణ

కొత్తగూడెం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్‌గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్వీ సూర్య నారాయణ, డైరెక్టర్ (పి.పి మరియు పా) కె.వెంకటేశ్వర్లు, సి.పి.పి. ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిభ ఉన్న చోటే ఘన విజయాలు... ప్రణాళిక ఉన్న చోటే విజేతలు...

2025 ఇంటర్ ఫలితాలలో టాప్ మార్కులతో రుజువైంది శ్రీ నలందకు ఎదురేలేదని...

| Sr. MPC | Sr. Bi.PC | Jr. MPC | Jr. Bi.PC | Jr. MEC | Jr. CEC |
|---|---|---|---|---|---|
| 994 / 1000 | 993 / 1000 | 467 / 470 | 436 / 440 | 487 / 500 | 485 / 500 |
| L.VISHRUTH 2544200837 | T.JHANSI 2544200079 | T.PRAVALLIKA 2544100793 | T.MYTHRI 2544102525 | G.RANGA LAHARI 2544100801 | B.KUSHITHA 2544102116 |



ఈ ఫలితాలన్నీ ఒకే ఒక్క బ్రాంచి కొత్తగూడెం శ్రీ నలంద నుండే

జూనియర్ ఇంటర్‌లో 420కి పైగా సాధించిన విద్యార్థులు 350 మంది

బాల బాలికలకు వేర్వేరు క్యాంపస్‌లు క్యాంపస్ లోనే హాస్టల్ వసతి

SRI NALANDA JUNIOR COLLEGE

MPC With IIT (Mains & Advanced) EAMCET & Regular / Bi.PC With NEET EAMCET & Regular / MEC & CEC

లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం
+91 9581214111
9949885510
7702877131

## నాడు కాంగ్రెస్ జెండాలకు పాతర బీఆర్ఎస్‌ది నాడొక నీతి నేడొక నీతి

(మొదటి పేజీ తరువాయి..)

హెచ్చరిస్తున్నారు. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్టుగా బీఆర్ఎస్ పరిస్థితి నేడు జిల్లాలో ఉందని కాంగ్రెస్‌తో పాటు అణచివేతకు గురైన విపక్షాల నాయకులు పేర్కొంటున్నారు. సరిగ్గా పదేళ్ల పాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు నాయుడుపేట నుండి పినపాక వరకూ ఒక విధమైన కక్ష సాధింపులు, నిరంకుశ రాజకీయాలను నడిపి చివరికి ప్రజలచేత చీత్కారానికి గురై అప్రతిష్ట మూటగట్టుకున్న నాయకులు కొందరి తీరుపై ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హాట్ టాపిక్‌గా చర్చ జరుగుతోంది.

అధికారం ఉందన్న అహంకారంతో కండ్లు తలమీద పెట్టుకుని నేలపై ఉన్న వారు ఎంతటి విలువ కలిగిన వారైనా పూచికపుల్లతో సమానంగా చూసిన సందర్భాలు అనేకం చూశాం. అంతెందుకు ప్రజా ప్రతినిధులుగా సమాజంలో గుర్తింపు పొందిన వారు మాజీ మంత్రులు, ఎంపీలు, సీనియర్ ఎమ్మెల్యేల వంటి వారు తమ పుట్టిన రోజును సంబరంగా చేసుకుందామని అనుచరులు ఎంతో కష్టపడి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు బీఆర్ఎస్ పాలనలో ఏర్పాటు చేసిన అరగంటలోనే మునిసిపాలిటీ అధికారులు, సిబ్బంది తమ అనుచరగణం చేత క్షణాల్లో తొలగించి పైచాచికానందం పొందిన ఘటనలు ఎన్నో చూశాం. ఇంతకూ వాళ్లేమైనా ప్రత్యర్థి పార్టీల నాయకులు అని మీరు అనుకుంటే పప్పులో కాలేసినట్టే. వారంతా కూడా బీఆర్ఎస్ నాయకులే. కానీ వారి ఫ్లెక్సీలు మాత్రం కనిపించకూడదు. ఒకే ఒక్క నాయకుడివే కనిపించాలన్న నిరంకుశపు ఆనవాళ్లను ఎన్నో సందర్భాలలో చూశాం. పదవులు ఉన్నాయని ఎగిరెగిరి పడిన వాళ్లు ఇప్పుడు జిల్లా ప్రజలకు మొహం చూపించలేని పరిస్థితులు చూస్తున్నాం. కర్మ సిద్ధాంతమో మరేదో కానీ, నడమంత్రపు సిరి,నరాల మీద పుండు ఒక చోట నిలవనివ్వవు అన్నట్టుగానే అనతి కాలంలోనే ప్రజలు ఎవరిని ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచారు.నాడు అందరికీ అవమానం, నేడు కుంగిపోవడం.నాడు బీఆర్ఎస్ పాలనలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న సండ్ర వెంకటవీరయ్య పుట్టిన రోజును పురస్కరించుకుని సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన అనుచరులు కొందరు సంతోషంగా ఫ్లెక్సీలు కట్టుకుంటే ఆ నాయకునికి కండ్లమంట పుట్టింది. అందుకే సొంత పార్టీ నాయకుడే అందునా ఆయన కన్నా ఎంతో సీనియర్‌గా ఉన్న సండ్ర పుట్టిన రోజు ఫ్లెక్సీలు తొలగించి కార్యకర్తలను అవమాన పరిచారు. ఇదే పరిస్థితి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రస్తుతం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అంతెందుకు ఇప్పుడు వ్యవసాయ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న తుమ్మల ఇలాఖాలో ఆయన ఫ్లెక్సీలు పెట్టే పరిస్థితులు ఉండేవి కావు. అదే బీఆర్ఎస్ పార్టీ ఎంపీగా ఉన్న నామ నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పేరుతో ఉన్న ఫ్లెక్సీలు కూడా లేకుండా చేసి పాలేరు నియోజకవర్గంలోని ఒక శంకుస్థాపన కార్యక్రమంలో యదేచ్ఛగా ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఇంత మందిని సొంత పార్టీ నేతలనే ఇబ్బంది పెడుతూ కేవలం ఫ్లెక్సీలకు కూడా ఛాన్స్ ఇవ్వని కొందరు కీలక నేతలకు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టిన విషయం మనందరికీ తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత మంత్రులుగా, రాష్ట్ర ప్రభుత్వంలో పెద్దన్నలుగా ఉన్న వారితో తులతూగుతున్న మంత్రులు పొంగులేటి, తుమ్మల ఇద్దరూ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తోటి నాయకుని చేత చాలా అవమనాలు భరించిన ఘటనలు చూశాం. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నాడు పొంగులేటి పాలాభిషేకం చేస్తే రాజకీయాల్లో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఎన్టీఆర్ విగ్రహానికి మైల పడిందని పొంగులేటి వెళ్లిన అరగంటలోనే తన అనుయాయులను రప్పించి ఎన్టీఆర్ విగ్రహాన్ని శుద్ధి చేయించి పైచాచికానందం పొందిన చరిత్ర కలిగిన నాయకులు ఇప్పుడు ఖమ్మంతో పాటు ఉమ్మడి జిల్లాలో పెద్దపెద్ద ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రెపరెపలాడుతున్నాయి. కండ్లు మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపకాంతుల్లో తళుకులీనుతున్నా మంత్రి తుమ్మల కానీ, పొంగులేటి కానీ ఆ ఫ్లెక్షీలను తొలగించాలన్న కుంచిత ఆలోచనలకు తావివ్వని వైనం మనం చూస్తున్నాం. ఏకంగా రాజకీయ దురందరుడిగా, అజాతశత్రువుగా పేరున్న మంత్రి తుమ్మలపై దాడి చేయాలని పథకం వేశారన్న నిజాలను గత ఏడాది కిందట పోలీసులు నిగ్గు తేల్చినా తుమ్మల ఏనాడూ తనపై జరిగిన కుట్రను గుర్తించలేదు.

మరో మంత్రి పొంగులేటికి చెందిన ఎస్ఆర్ గార్డెన్ ప్రభుత్వ భూమిలో ఉందంటూ రెవెన్యూ అధికారులంతా అర్ధరాత్రి వేళ హల్‌చల్ చేస్తూ ఎస్ఆర్ గార్డెన్‌కు మార్కింగులు పెట్టారు. క్షణాల్లో కూల్చి వేయడానికి రంగం సిద్ధమైనట్టుగా ప్రచారం చేశారు. ఇంత చేసిన నాయకులు నేడు ఫ్లెక్సీలు బహిరంగంగా ఏర్పాటు చేసుకుంటే ఏ ఒక్క మంత్రి కూడా కనుసైగతో శాసించే సత్తా ఉన్నా ప్రత్యర్థి పార్టీ నాయకున్ని క్షమించి వేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది కదా రాజనీతి అంటున్నారు. మంత్రిగా ఉండి చిల్లర చేష్టలు చేసి ప్రజలతో చీత్కారానికి గురై తీరా అవమానాలను భరిస్తూ ఇటీవల రంజాన్ వేడుకల్లో మజీదులో వేరే టెంటులో కూర్చోవాలని వారి మత సిద్ధాంతం ప్రకారం చెప్పి, ఇలా అధికారం ఉందన్న అహంకారంతో మిడిసిపడిన వారు నేడు పంటి బిగువున అవమానాలు భరిస్తూ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఉమ్మడి జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు. ఇక్కనైనా ఖమ్మంతో పాటు ఉమ్మడి జిల్లాలో రెపరెపలాడుతున్న ప్లేలు చెప్పే మౌనభాషను అర్థం చేసుకుని రాజకీయాలు, పదవులు ఏవీ శాశ్వతం కాదనీ, సాటి మనిషిని మనిషిగా గౌరవించాలని సూటిగా సుత్తిలేకుండా చెపుతున్నాయి. ఒక చివరిగా ఒక మాటను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. నాడు, నేడు కీలక నేతలతో అంటకాగిన కొందరు తాపేదార్లు తాము నాడు ఫ్లెక్సీలు క్షణాల్లో తొలగించినా, నేడు మాత్రం బీఆర్ఎస్ ఫ్లెక్సీలను, కటౌట్లు, లైటింగ్‌బోర్డులు, హోర్డింగ్‌లను తొలగించకపోవడం అధికార పార్టీ ప్రజాస్వామ్యయుతంగా వ్యవహారిస్తుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## సొలం వారి కుంటలో మట్టిదొంగలు

### -మీడియా ముసుగులో మట్టి అక్రమ రవాణా

### -అక్రమార్కులు లక్షలు గడిస్తున్నా అధికారుల మౌనం

### -మట్టి అక్రమ తొలకాల్లో అధికారుల వాటా ఎంత..?

బయ్యారం,ఏప్రిల్23,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా కొంతమంది మీడియా ముసుగు వేసుకొని జెసిబిల సహాయంతో సొంత ట్రాక్టర్‌లతో యదేచ్ఛగా మట్టి, ఇసుక దందా కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి తొవ్వకాలపై ప్రశ్నించే వారిపైనే దాడులకు ఉసిగొలుపుతూ గత కొన్నిరోజులుగా స్థానికుల్లో భయబ్రాంతులు సృష్టిస్తూ మాకు అడ్డు ఎవరూ లేరని, ప్రశ్నించే వారే లేరని అధికారుల అండదండలో వారికి పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల అండదండలతో ఈ తతంగం అంతా జరుగుతుందా అనే చర్చ జరుగుతుంది. వివరాల్లోకి వెళితె మండలంలోని బయ్యారం రెవెన్యూ పరిధిలో సొలెంవారి కుంటలో గత కొన్ని రోజులుగా మట్టిని జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తూ గృహ వినియోగదారలుకు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్థలాలకు అక్రమంగా మట్టి తొలకాలు చేపట్టి లక్షలు గడిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా వారిపై చర్యలు తీసుకుంటే తర్వాత మాకు ఏమైనా ఇబ్బంది జరుగుతుందోనని భయపడుతుండొచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. మీడియాను అడ్డుపెట్టుకొని మట్టిని అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు ఉండడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దొంగలను కట్టడి చేసి మట్టి తొలకాలు చేసిన వాహనాలను సీజ్‌చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

**-తహశీల్దారు విజయ వివరణ:** మట్టి తొలకాలపై తహశీల్దారు విజయను వివరణ కోరగా మండలంలో ఎవరికి ఎలాంటి మట్టితొలకాలకు అనుమతి ఇవ్వలేదని, ఎవరైనా మట్టి అక్రమంగా మట్టి తొలకాలకు పాల్పడితే మా దృష్టికి తీసుకరావాలన్నారు. మట్టితొలకాలకు పాల్పడ్డవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై రెవెన్యూ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# భూ భారతితో భూములు భద్రం

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భూ భారతి ద్వారా సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం కలుగడమే కాకుండా భూములు భద్రంగా ఉంటాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపురం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ప్రారంభించారు.ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి అన్నారు.తెలంగాణ రాకముందు గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ భూమిని సాదా బైనామల ద్వారా కొనుగోలు చేసి గత 12ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 12అక్టోబర్, 2020 నుండి 10 నవంబర్, 2020మధ్య కాలంలో తమ భూముల క్రమబద్ధీకరణ కొరకు దాదాపు 10లక్షల మంది దరఖాస్తు చేసుకున్నా కూడా ధరణి ద్వారా అట్టి దరఖాస్తులకు పరిష్కారం లభించలేదని కానీ ఈ భూ



భారతి ద్వారా ఆ దరఖాస్తులకు మోక్షం కలుగుతుందన్నారు.ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూసమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్యఉద్దేశం అని తెలిపారు.భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు.ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కానీ అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్‌ఏ స్థాయివరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉందని ,భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.మనిషికి ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని, రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**- నెల్లుట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్..:**

లింగాలఘనపూర్ మండలంలోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్‌లను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అకాల వర్షాల నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ధాన్యం ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు.నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యవేక్షణలో ఆర్డీఓ గోపీరామ్, మండల తహసీల్దార్ రవీందర్, ఐకేపీ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు ..

**- మున్సిపల్, పోలీస్ అధికారులతో డిఎస్పి సమీక్ష సమావేశం**

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

ప్రజా సౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ గారు అన్నారు. కొత్తగూడెం ఎస్డిపిఓ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రెహమాన్ గారు మాట్లాడుతూ.. పట్టణంలో ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుట్ పాత్ ఆక్రమణలపై హెచ్చరికలు జారీ చేసి, ఆక్రమణదారులకు జరిమానాలు విధించాలని అన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీలు, హోర్డింగులకు అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా రోడ్ల పక్కన, డివైడర్ల మధ్యలో, భవన సముదాయాలపై ఫ్లెక్సీలు, భారీ హోర్డింగులు ఏర్పాటు చేస్తే వెంటనే అవి తొలగించడంతో పాటు, వాటిని ఏర్పాటు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలా ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు, అవి ఈదురు గాలుల వల్ల లేదా వర్ష ప్రభావాల వల్ల తెగి విద్యుత్ తీగలపై పడితే ప్రజా సౌకర్యాలకు ఆటంకం ఏర్పడే పరిస్థితులు ఉంటాయని అన్నారు. కావున ముందస్తుగానే ప్రజలకు ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, మునిసిపాలి సిబ్బంది, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ టి. రమేష్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కె. శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆటోను ఢీ కొన్న ట్రాక్టర్..

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ భద్రు ఫిర్యాదు మేరకు బుధవారం ఇల్లందు పోలీసులు కేసు నమోదు చేశారు. పాత బస్టాండ్ సమీపంలోని ఆర్సియం చర్చి వద్ద ఆగి ఉన్న ఆటో ను ట్రాక్టర్ ఒక్కసారిగా వచ్చి ఢీకొన్న ఘటనలో ఆటో ధ్వంసమైంది. దింతో ఆటో డ్రైవర్ భద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సామ్రాజ్య వాదాన్ని అంతమందించిన వ్యక్తి లెనిన్

**కారేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



అక్టోబర్ మహావిప్లవ పోరాటాన్ని సాగించి సోవియట్లో బలమైన పునాదులు వేశారన్నారు. సామ్రాజ్యవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి క మ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో లెనిన్ ముందుకు సాగారని న్యూ డెమోక్రసీ కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం ప్రపంచ ప్రప్రథమ రష్యా సోషలిస్టు రాజ్య నిర్మాత మేధావి మార్క్సిస్టు లు కామ్రేడ్ లెనిన్ 1 55 వ జయంతి సందర్భంగా బుధవారం సింగరేణి మండలం మాదారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించి పార్టీ జెండాను మండల నాయకులు కామ్రేడ్ కోయిల శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ. మార్క్స సిద్ధాం తాన్ని అమలు చేయడంలో సఫలీకృతుడయ్యాడని, మార్క్సిజం, లెనినిజం ద్వారా అనేక దేశాల్లో విప్లవం విజయవంతం అయ్యిందన్నారు. దేశంలో మతోన్మాదులు అధికంలోకి వచ్చి పేదలను, మరింత పేదలుగా చేసున్నార ని, లౌకికతాన్ని, రాజ్యాంగాన్ని రూపు మాపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలు చైతన్యవంతులైమతోన్మాదాన్ని నిలువరించేందు కు కమ్యూనిస్టులతో కలిసి రావాలన్నారు. లెనిన్ అంతటి విప్లవ మహాయోధుడు, సైద్ధాంతిక ఆచ రణశీలుడూ తనే కావటం కారణమని లెనిన్ను అర్థం చేసుకోవటం ఒక ఎత్తయితే, దాన్ని ఆచరణలో పెట్టడం మరోఎత్తు అన్నారు. ప్రపంచ మాన వాళి విముక్తికి మహోన్నత సిద్ధాంతాన్ని మార్క్స, ఏంగెల్సు అందిస్తే దా నికి అప్పటి నిర్దిష్ట పరిస్థితులలో తన ఆలోచనలను చేర్చి ఆచరణలో పెట్టి ప్రపంచంలోనే మొట్టమొదటి సామ్యవాద కలను సాకారం చేసిన మహానే త లెనిన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వై ప్రకాష్ కావేటి నాగేశ్వరరావు కుర్ర శ్రీనివాస్ బి వీరు గడ్డం వెంకన్న ఎర్రయ్య నరసింహారావు నరేష్గోవిందు తదితరులు పాల్గొన్నారు .

## అక్రమ నిర్మాణాన్ని కూల్చేసిన సింగరేణి అధికారులు...

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలంలోని హమాలి కాలనీ సమీపంలోని త్రివేణి స్కూల్ వద్ద సింగరేణి పంపు బావి వద్ద ఉన్న సింగరేణి రహదారిని ఆక్రమించి ఓ వ్యక్తి అక్రమ నిర్మాణము చేపట్టడం జరిగింది.. ఈ విషయం తెలుసుకున్న ఏరియా జిఎం సల్మాన్ రాజు. ఎస్టేట్ ఏరియా ఆఫీసర్ తావూరియా. అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టారు. ఎవరైనా సింగరేణి ల్యాండ్ ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు.



## దూడను రక్షించి పశువుల కాపరి మృతి

**తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

చెరువులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న దూడను రక్షించి ఈత రాకపోవడంతో చెరువులో మునిగి మృతిచెందిన పశువుల కాపరి మృతిచెందిన విషాద సంఘటన ముద్దునూరులో జరిగింది. బుధవారం కాకర్ల అప్పారావు (63) పశువుల కాపరిగా పనిచేస్తున్నాడు. ఉదయం సమయంలో దూడ చెరువులో ఈదుతుండగా దానిని రక్షించబోయి నీటిలో మునిగి మృతిచెందాడు. పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్సై రమణారెడ్డి**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**



మండలంలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బుధవారం రోజు లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి ప్రశాంతినగర్ కార్యదర్శి కృష్ణ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఎవరైనా ఆయా పంచాయతీలలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను పంచాయతీ అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ఫ్లెక్సీల వల్ల పాదాచారులకు కానీ వాహనదారులకు కానీ ఏమైనా ప్రమాదం జరిగితే ఆ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అనుమతులు లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన, దిష్టి బొమ్మ దగ్ధం

**కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**



జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడి ని నిరసిస్తూ మండల కేంద్రమైన కామేపల్లి లో బుధవారం సాయంత్రం అ ఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శ న నిర్వహించారు.అనంతరం ఉగ్రవాదుల దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జర్పుల రామారావు, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ అజ్మీరా హరి నాయక్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీతారాములు, బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు బాగం రంగారావు,భూక్యా శ్రీను నాయక్, అఖిల పక్షాల మండల నాయకులు ఎ. భాస్కర్,కె.భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడుధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఆవరణంలో గురువారం ఉదయం 9.30 గంటలకు స్థానిక సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు,పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సం ఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**PUBLIC NOTICE**

Gurram Usharani, Husband: (Late) Venkata Gopala Krishna, Residence: Bommarillu, Flat No. 502, B-Block, Khammam city, I hereby inform the public that I have lost my immovable property document.

The original registration document of the immovable property in Khammam Rural Mandal, Edulapuram Village Survey No.: 120/U, bearing document No. 1543/2006, was lost on 15-04-2025 in the vicinity of Khammam Bypass Road. Therefore, if anyone finds it, please inform this phone number 9848156789.

**G. Usha rani, Khammam**

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తోటమళ్ళ సురేష్ బాబుకు ఆహ్వానం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు సురేష్‌బాబు తోటమల్లకు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొనాలని ఆహ్వానం అందింది. ఐఎస్ఓ గుర్తింపు పొందిందిన శ్రీ శ్రీ కళావేదిక అధ్వర్యంలో మే 10,11 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు పట్టణంలో నిర్వహించనున్న ప్రపంచ సాహితీ సంబరాలలో పాల్గొనాలని అంతర్జాతీయ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఉగాది పురస్కార్ అవార్డ్ గ్రహీత డా.కత్తిమండ ప్రతాప్ ,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా . టి .పార్థసారధిలు ఈ మేరకు ఆహ్వాన పత్రం సురేష్ బాబు తోటమళ్లకు పంపించారు. సాహితీ పట్టాభిషేక ఉత్సవములు, ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, కళాప్రదర్శనలు ,పుస్తకావిష్కరణలు ఉంటాయని ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డులు కైవసం చేసుకోనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. తేగడ హైస్కూల్ లో ఫిజిక్స్ టీచర్ గా పని చేస్తూ ఇప్పటికే వివిధ రంగాలలో పలు అవార్డులు సొంతం చేసుకున్న సురేష్ బాబుకు ప్రపంచ సాహితీ సంబరాలకు అహ్వానం అందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం నాలుగవ వార్డు పరిధిలో గల డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి చివరి ప్రాంతంలో, ఇందిరా మార్కెట్ టూ ఆర్యవైశ్య సత్రం వెనక ప్రాంతంలో ఉన్నటువంటి విద్యుత్ సరఫరాలో ఓల్టేజి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కరెంటు ఏఈ రాజారావుకు ఆ కాలనీ వాసులు వినతి పత్రం సమర్పించారు. కరెంటు అప్ అండ్ డౌన్స్ వస్తూ ఏసీలు మధ్యలో ఆగిపోతున్నాయని, కరెంటు లో వోల్టేజీ వస్తుందని, ఎండాకాలం వేసవి తీవ్రత రీత్యా చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వినతి పత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించి ఏఈ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ నాలుగో వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు, స్థానికులు వై.ఉపేంద్ర, బి.చైతన్య, ఎం. వెంకటేశ్వర్లు, నజీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ సానుభూతిపరుడు ముళ్ళపూడి బుల్లిరాజు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని టీడీపీ సానుభూతిపరుడు ముళ్ళపూడి బుల్లిరాజు (82) అనారోగ్యం కారణంగా బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ నాయకులు బుల్లిరాజు పార్థివదేహానికి టీడీపీ జెండా కప్పి ఘననివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. భగవంతుడు కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెల్లావేణుగోపాల్, ముళ్ళపూడి ప్రసాద్, నల్లూరివీర్రాజు, రవి,తాళ్ళూరి వీర్రాజు, పార్టీమండల అధ్యక్షుడు కొమరం దామోదర రావు, పాల్గొన్నారు.

## పోడు భూములకు త్రీ పేస్ కరెంట్ సౌకర్యం కల్పించాలి

**-అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామంలో సీపీయం శ్రేణులు బుధవారం స్థానిక సమస్యల పైన ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ మాట్లాడుతూ ... అంజుబాక గ్రామానికి పోడు భూములకు పట్టాలు వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం త్రీఫేస్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా వ్యవసాయ బోర్లు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నెలలు గడుస్తున్నప్పటికీ మాత్ర్య గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని, ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. లేదంటే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉబ్బా చిన్నారావు, శాఖ కార్యదర్శి కుడుముల రాంబాబు,సరియం సారయ్య,కుంజా రాంబాబు,కుడుమల కనకమ్మ,తెల్లం మంగమ్మ,రాములమ్మ,సారమ్మ పాల్గొన్నారు.

## చిన్ననల్లబెల్లి,కాశీనగరం సున్నంబట్టి రింగురోడ్డును వెంటనే ప్రారంభించాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ కృష్ణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాశీనగరం గ్రామపంచాయతీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ.. చిన్న నల్లబెల్లి సెంటర్ నుంచి గోదావరి వద్ద కాశీనగరం వరకు గల రహదారి, అలాగే గోదారోడ్డు కాశినగరం నుంచి సున్నం బట్టి వైపు వెళ్లే రహదారులు పూర్తిగా పాడైపోయాయని, కావున నూతన రింగ్ రోడ్డు కోసం పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. వేసవికాలంలో ఈ రోడ్డుపనులు జరగకపోతే వర్షాకాలం అధిక వర్షాల వల్ల, వరదల వల్ల రోడ్డు మరింత పాడయ్యే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకి వెంటనే స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12 వేల సాయం వెంటనే అందించాలని ఆయన కోరారు. సీతమ్మ సాగర్ పూర్తి కాకుండానే సీతారామ ప్రాజెక్టు కోసం నీళ్ల తీసుకు వెళ్ళటం వల్ల ఎన్నడు లేనివిధంగా గోదావరి ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, దీనివలన సాగునీరు తాగునీరుకి ఇబ్బంది అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. చివరకు తాగునీరు కోసం వేరే ప్రాంతాల నుంచి నీళ్ల తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సతీష్, సులేమాన్, వెస్లీ, సుధాకర్, బిక్షం,యూసీ, వజ్రం, స్వరూప, రత్నకుమారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఐఏఎల్ పట్టణ అధ్యక్షుడిగా జీ.వి.లక్ష్మీనారాయణ ఎన్నిక

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :



ఖమ్మం బార్ అసోసియేషన్ తో పాటు జిల్లాలో వివిధ బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో ఐ ఏ ఎల్ తరఫున గెలిచిన వారిని హోటల్ సూర్యతేజలో జరిగిన ఐఏఎల్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో వివిధ బార్ అసోసియేషన్ లలో గెలుపొందిన సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఐఏఎల్ పట్టణ కమిటీ ఎన్నిక జరగగా పట్టణ అధ్యక్షుడిగా జీ.వీ.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ముమ్మడి సతీష్ ఎన్నికయ్యారు.వారితో పాటు ఆఫీస్ బేరర్స్‌గా ఎం.డి. పర్వేజ్, ఆర్. ఎన్. నారాయణ స్వామి, రామ్మూర్తి.రెడ్డయ్య శివకుమారి, ఎన్. రాంబాబు, కోటేశ్వరరావు, టి. మధు, కె. మన్మధరావు, కె. మల్లేష్, బి. నాగేశ్వరావు తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ లతీఫ్. గౌరవాధ్యక్షులు పారుపల్లి అమర చంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి శేషగిరిరావు , షేక్. నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలు చదువుతోపాటు కళలపై ఆసక్తిని పెంచుకోవాలి

**-కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి**

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

బాల బాలికలు చదువుతోపాటు కళలపై ఆసక్తిని పెంచుకోవాలని కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవికోరారు బుధవారం సాయంత్రం భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మరియు యూనిక్ థియేటర్ సంయుక్త నిర్వహణలో 45 రోజులు పాటు ఉచిత థియేటర్ ఆక్టింగ్ వర్క్ షాప్ ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆయన ప్రారంభించి ప్రసంగించారు ఖమ్మంలో నెలకొల్పిన యాక్టివ్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని బాల బాలికలను కోరారు . నటన కౌశల్యం ద్వారా మంచి గుర్తింపు సంపాదించవచ్చునని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి విజేత ప్రజా గాయకులు కాల్వకట్ల జాన్ మిమిక్రీ సుధాకర్ పాగి వెంకన్న పరకాల అజయ్ బొమ్మెర ముత్యం మరియు ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్న గంతోటి చిన్న (థియేటర్ యాక్టింగ్ ట్రైనర్, డైరెక్టర్, రైటర్), గద్దె ఆనంద్, గంతోటి ఆదినారాయణ,కందిమళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు నటనపై ఆసక్తి ఉన్న 15 సంవత్సరాలు నిండిన పిల్లలు యువతి యువకులు సదా అవకాశాన్ని వినియోగించుకోగలరని డాక్టర్ నాగబచిని రవి తెలిపారు . వివరాలకు ఫోన్ నెంబర్ 8179646972 సంప్రదించాలని సూచించారు.



# వెన్నెల నగర్ లబ్ధిదారులకు 807 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- అర్హత లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే ఊరుకునేది లేదు

- అర్హత లేని వారిని ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వెన్నెల నగర్ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని. సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. రెండో విడత సర్వే పేరుతో వార్డుల్లో కొంతమందికి మాత్రమే పేర్లు సర్వే చేస్తుండడం బాధాకరమని అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు కాకుండా ఇండ్లున్నవారికి పేర్లు ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తుందని అలా జరిగితే ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇదిగో పులి అదిగో మేక అన్నట్లుగా ఇంతకాలం లబ్ధిదారుల పేర్లు ప్రకటి ప్రకటించకుండా నానుస్తారని ఆయన ప్రశ్నించారు. కాలయాపన చేయకుండా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వెన్నెల నగర్ 807 మంది లబ్ధిదారులందరికి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని ఆయన కోరారు. లబ్ధిదారుల ఎంపికలో వెన్నెల నగర్కి లబ్ధిదారులకు అన్యాయం చేయాలని చూస్తున్నవారు ఎవరైనా వారిని ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వము ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పాత 3 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహం ముందు చేతులతో కండ్లు మూసుకొని కండ్లు లేని ప్రభుత్వం ప్రభుత్వాధికారులు అంటూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, రామయ్య, సరోజ నిరోషా, రాజా, హైమద్, సికిందర్, ఖాదర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా వరంగల్ బిఆర్ఎస్ బహిరంగ సభ

- కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాదిమంది

తరలిపోదాం : వనమా రాఘవ



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:

కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా వరంగల్ బిఆర్ఎస్ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గం నుంచి వేలాది మంది తరలిపోదామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్‌రావు అన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు గృహము లక్ష్మీదేవిపల్లిలో మండల టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమా రాఘవ మాట్లాడుతూ... ఎంతమంది కుట్రలు, కుతంత్రాలు పన్నినా తెలంగాణను సాధించిన త్యాగశీలి కెసిఆర్ మాత్రమేనని కెసిఆర్ తెలంగాణకు రక్ష అని అన్నారు..ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలను తుంగలోతొక్కి మాటల గారడీలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని, పది లక్షల మందితో వరంగల్ సభ మునుపు ఎప్పుడూ జరగని సభగా గుర్తింపు పొందుతుందని అన్నారు.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం లోకి రావటం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావడం ఖాయమని అన్నారు..ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ బ్రెప్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హోలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



కొత్తగూడెం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:

ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన మంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలిసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్స్‌కి జీతాలు పెంచాలి: భూక్యా రమేష్



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్ కి జీతాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో క్లర్క్ శ్రీదేవికి వినతి పత్రాన్ని సిఐటియు నాయకులు స్కావెంజర్స్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కావెంజర్స్ కి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల శుభ్రత, గార్డెనింగ్ పని మాత్రమే చేపించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ స్కావెంజర్స్ ని స్కూలు నిర్వహణ సంబంధించిన అన్ని పనులు చేపించుకొని వేతనాలు సరిగా చెల్లించకుండా నరకయాతన పెడుతున్న సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్, సిఐటియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో అధికారులకు వినతులు

రుద్రంపూర్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వర్ రావుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. టీబీజీకేఎస్ దశల వారి పోరాటం లో భాగంగా బుధవారం గని మేనేజర్లకు, డిపార్ట్మెంట్ హెడ్‌లకు టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, టీబీజీకేఎస్ యూనియన్ కార్మిక నాయకులు వినతి పత్రాన్ని అందించారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి, రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి, వంటి డిమాండ్లతో... వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు బూర్గుల రవికుమార్, ఫిట్ సెక్రటరీలు జీవన్ శ్రీనివాస్, పిచ్చయ్య ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీలు ఈశ్వర్, అశోక్, తిరుపతయ్య, రామకృష్ణ, అనిల్, ఉపేందర్, రమేష్ కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఎస్. సరిత



కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:

తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఎస్. సరిత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై కొత్తగూడెం చేరుకున్నారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్ కుమార్, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగి పోవాలి

**- భారీ సంఖ్యలో కొత్తగూడెం నుంచి తరలి పోదాం**

**- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:

మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పార్టీ దిమ్మతిరిగి పోవాలని, భారీ సంఖ్యలో కొత్తగూడెం నుంచి బీఆర్ఎస్ సభకు తరలాలని, మోసపూరిత మాటలతో 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలు శూన్యమని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు విమర్శించారు. పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో బుధవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 27వ తేదీన హనుమకొండ ఎలకతుర్తి లో బీఆర్ఎస్ 25 ఏళ్ల రజోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలిపోవాలని ఆయన పిలుపునిచ్చారు.. బి ఆర్ ఎస్ 25 ఏళ్ల పండుగను వందేళ్లు గుర్తుండేలా జరగనున్నదనీ, ఈ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ దిమ్మ తిరిగిపోతుందని అన్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని దుమ్మెత్తి పోస్తున్నారని ఇప్పటికిప్పుడే ఎన్నికల పెడితే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వనమా



రాఘవేందర్ రావు, బీ ఆర్ ఎస్ సీనియర్ జిల్లా నాయకులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనికేష్, మాజీ ఎంపీపీ మడివి సరస్వతి, జిల్లా బిఆర్ ఎస్ నాయకులు దాసరి నాగేశ్వరరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, కొత్వాల సత్యం, భూక్య చందు నాయక్, వీరు నాయక్, తెలంగాణ సురేష్, వీర్రాజు, చందు, అన్నం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ వీరన్న, కొండలరావు, నరేష్, మాజీ సర్పంచ్ అర్జున్ రావు, రాంబాబు, విద్యార్థి నాయకుడు దుర్గాప్రసాద్, కుంపటి శివ, నారకట్ల రాజశేఖర్, కంచర్ల రామారావు, వాసమల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చా...

**- అంగనవాడి కేంద్రానికి భూమి పూజ చేశాను..**

**- మళ్లీ జూన్ 12న ప్రారంభించడానికి వస్తా...**

**- మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే**

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలంలో బుధవారం ..పలు అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కొరియా లో ఉన్న అంగనవాడి నమూనా మాదిరిగా మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించినారు



అదేవిధంగా రేపల్లెవాడ గ్రామంలో నూతన నఅంగనవాడి కేంద్రానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినారు. గానుగపాడు గ్రామపంచాయతీ అన్నారం తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం గానుగుపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశా లచుట్టూ ప్రహరీ కి భూమి పూజ చేసి వెంటనే పనులను ప్రారంభించి జూన్ 12 లోపు పూర్తి చేయాలని తెలిపారు అనంతరం :చంద్రుగొండ.. ..రేబితీజు స్కూల్ ప్రహరీ గోడ మరియు దిది రోడ్ ప్రారంభించినారు అనంతరం విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న అన్నారు గత మూడు రోజుల క్రితం మండలంలో ఇందిరా బడిబాట కార్యక్రమంలో రేపల్లె వాడ గ్రామంలో అంగనవాడి కేంద్రం కావాలి అని అడిగిన వెంటనే మంజూరు చేస్తాను అని మాట ఇచ్చాను అన్న మాటకు తప్పకుండా 23 తారీకు వచ్చి అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేస్తా చెప్పాను ఇచ్చిన మాట కు ఈరోజు ఆ గ్రామంలో అంగన్వాడి నూతన కేంద్రానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు అదేవిధంగా గానుగుపాడు గ్రామంలో కూడా పాఠశాల ప్రహరీ కావాలి అన్న వెంటనే దానికి కూడా భూమి పూజ చేసి వెంటనే పనులను ప్రారంభించి జూన్ 12 నాటికి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు బోజ్జ నాయక్ బారేపల్లి శేఖర్ ఫజల్ బక్షి తుమ్మలపల్లి సురేష్ తదితరులే పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ పెళ్లిరోజు వేడుకలు

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:

అలుపెరగని పోరాట యోధుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు 10 సంవత్సరాలు ఏకధాటిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే మంచి పేరు తెచ్చినటువంటి మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దంపతుల పెళ్లి రోజుని పురస్కరించుకుని మాజీ మంత్రి కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి దాత కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర నాయకులు వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో మాజీ సీఎం పెళ్లిరోజు సందర్భంగా వందలాది మంది కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి గారి దంపతులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ దుష్ట కాంగ్రెస్ పాలనను అంతం చేసి భవిష్యత్తులో మీరే రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని భగవంతుని ప్రార్థిస్తూ కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యేంతవరకు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లాగా గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చినారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్ రావు, సీనియర్ జిల్లా నాయకులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనికేష్, మాజీ ఎంపీపీ మడివి సరస్వతి, జిల్లా బిఆర్ ఎస్ నాయకులు దాసరి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, భూక్య చందు నాయక్, వీరు నాయక్, తెలంగాణ సురేష్, వీర్రాజు, చందు, అన్నం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ వీరన్న, కొండలరావు, నరేష్, మాజీ సర్పంచ్ అర్జున్ రావు, రాంబాబు, విద్యార్థి నాయకుడు దుర్గాప్రసాద్, కుంపటి శివ, కంచర్ల రామారావు, వాసమల్ల గౌతమ్, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.






# కిలారు భవానిశంకర్‌ను అభినందించిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మాస్టర్ 2 విభాగంలో 93కేజీల విభాగంలో పాల్వంచకు చెందిన కిలారి భవానీ శంకర్ రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో భవానీ శంకర్‌ను పలువురు అభినందించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు భవానీ శంకర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారనీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీగిది బరపటి వాసుదేవ రావు, కాంగ్రెస్ నాయకులు ఏ. డి. ఈ వెంకటేశ్వరరావు, కిలారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: డీపీవో

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:



గ్రామాలలో మంచి నీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి సూచించారు. పాల్వంచ మండలం లో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని సూచనలు చేయడం జరిగింది. ఉపాధి హామీ పనుల వద్ద నీడ, మంచినీటి సౌకర్యం కల్పించాలని, కూలీలు కనీసం 300 రూపాయలు వచ్చే విధంగా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలని, ఫారం పాండు, కచ్చా రోడ్డు నిర్మాణం పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీ ద్వారా నాటిన మొక్కలకు ప్రతివారం ట్యాంకర్ ద్వారా నీళ్లు పోసి బతికించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీవో సుధాలక్ష్మి, ఎంపీఓ నారాయణ, ఏపీవో ఫోరండ్ల రంగా, ఇరిగేషన్ ఏఈ దేవదాస్ రాథోడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాశ్మీర్ లో జరిగిన దారుణకాండ కు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:

కాశ్మీర్ లో జరిగిన దారుణకాండలో మరణించిన వారికి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ పాల్వంచలో బుధవారం రాత్రి పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ హిందువుల మీద పర్యాటకుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దీని అందరూ ఖండించాలని కోరుతూ ర్యాలీ కొనసాగింది అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించి దారుణకాండలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు ఆయా కుటుంబాలకు సంతాపము సానుభూతి తెలియజేశారు

# భూమి సమస్యలకు కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం

**- షెడ్యూల్‌ను అప్లై చేసి అధికారుల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం**

**- భూ భద్రత, భూ హక్కుల రక్షణతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం**

**- మధిరలో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్**



**మధిర ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా కొత్త ఆర్ఓఆర్ భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్లై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు. మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. న్యాయబద్దంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. సాదా బైనామాలు, మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ లో ప్రక్రియ ఉన్న ఆటంకాలు తదితర సమస్యలపై రైతు సంఘాల నాయకులు వనమా పిచ్చయ్య, బెజవాడ రవిబాబు తో పాటు పలువురు రైతులు అడిగిన సందేహాలపై జిల్లా కలెక్టర్ స్వయంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

**- దెందుకూరులో ఆడపిల్ల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**




**మధిర ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ అన్నారు. ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతుల ఇంటికి వెళ్లి వారికి స్వీట్ బాక్స్ అందజేసి సర్టిఫికెట్ ఇచ్చి సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని అన్నారు. ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ సందర్భంగా దెందుకూరు పీఎస్సీలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న లంక కొండయ్య ఆడపిల్ల పై ఆశు కవిత్వంతో పాట పాడి ఆడపిల్ల గొప్పతనాన్ని వర్ణించడంతో ఆయనను కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమంత సి.హెచ్.పి లో డి.ఎఫ్.డి.ఎస్ సిస్టం అమలు చేయాలి

**- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్...**



**కొత్తగూడెం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డి.జి.ఎం సోమశేఖర్‌ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కలిసి సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి సింగరేణిలో సమిష్టి కృషితో అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న ఉద్యోగులకు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థ దేశంలో బొగ్గు పారిశ్రామిక రంగంలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు , సీతారామరాజు , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జే.వి.ఆర్ ఓసి ) , నాయకులు రామకృష్ణ , రమేష్ , వెంకన్న , నాగేందర్ రావు , వెంకటేశ్వర్లు , నవీన్ , రత్నాకర్ , మురళి , రమేష్ , నగేష్ , మోహన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మధిర ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



ఈ నెల 27వ న వరంగల్ ఎలకుర్తి క్రాస్ రోడ్ నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయం చేయాలని కోరుతూ బుధవారం మహాదేవపురం గ్రామం లో పార్టీ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం ఏర్పాటు అయిందని, పదేళ్ల కాలంలో ప్రజలకు కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేస్తున్నదని సంఘటితంగా ముందుకు సాగుతూ రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీళీళీ పార్టీ జిల్లానాయకులు మొండితోక జయాకర్ , మధిర మండల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్, పల్లపోతు వెంకటేశ్వర్లు , సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాజీ మునిసిపల్ కో ఓప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు యూత్ నాయకులు అబ్బూరి రామన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం బ్రహ్మయ్య



**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్తః**

గువ్వలగూడెం గ్రామ బిఆర్ఎస్‌శాఖ అధ్యక్షుడు బొల్లికొండ వెంకటనారాయణ కుమార్తె వివాహ మహోత్సవంను పురస్కరించుకుని బుధవారం నూతన వధూవరులు ప్రసన్న, ప్రశాంత్‌లను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆశీర్వదించారు. అలాగే, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ కుమారుడి వివాహంను పురస్కరించుకుని నూతన వధూవరులు సాయికుమార్, రమాదేవిలను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, శాఖమూరి సతీష్, అనగాని నర్సింహారావు, మానేపల్లి రమేష్, రావెళ్ళ జానకిరామయ్య, రావెళ్ళ వెంకటేశ్వరరావు, విక్రమ్, షేక్.నిజామలి, జానిమియా, కుక్కల సామేలు, పొట్టపింజర నాగులు, మాధాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ నుండి విద్య ఆణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు

### -కొనియాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోనే చిట్టా చివరి నియోజకవర్గం ఏజెన్సీ కేంద్రం అయినా భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక పద్ధతులలో విద్యను అందిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తూ ఏజెన్సీ ప్రాంతం నుండి విద్య ఆణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రానికే గర్వకరమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. ఇటీవల ఎన్టిఏ ప్రకటించిన మెయిన్స్ ఫలితాలలో ఓపెన్ కేటగిరి ఆల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించడంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాలలో అద్భుత విజయాలను కైవసం చేసుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినీ విద్యార్థులను బుధవారం భట్టి విక్రమార్క తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993/1000 ఇద్దరు విద్యార్థులు సాధించి రాష్ట్రంలోని సంచలనాన్ని సృష్టించడంతో పాటు 990/1000 కి పైగా ఐదుగురు విద్యార్థులు మార్కులు సాధించి



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారని, జూనియర్ ఇంటర్లో సైతం ఎంపీసీ విభాగంలో468/470 తోపాటు బైపీసీ విభాగాలలో 438/440 మార్కులు సాధించి రాష్ట్ర మొదటి ర్యాంకులను కైవసం చేసుకోవడంతో పాటు పదిమందికి పైగా 460/470 పై మార్కులు సాధించి చరిత్రను తిరగ రాశారని అభినందించారు. విద్యను వ్యాపార ధోరణిలో చూడకుండా ఏజెన్సీ కేంద్రంలో సాధారణ ఫీజులతో కార్పొరేట్ విద్యను అందిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకుంటున్నాయని కొనియాడారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధను చూపిస్తూ ఒక ప్రణాళికతో విద్యాబోధన చేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే భద్రాచలం విద్యార్థులను అగ్రస్థానంలో నిలిపిన సంస్థల యాజమాన్యాన్ని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వం తలపెట్టిన ఈ మహాకర్తవ్యానికి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు భట్టి చేతుల మీదుగా జ్ఞాపికలను అందించగా ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబు ,మాగంటి సిరి లక్ష్మి, గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ

**కొత్తగూడెం, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:**




సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాల ను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్‌గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పి.పి మరియు పా) కె.వెంకటేశ్వర్లు, సి.పి.పి. ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 1975వ సంవత్సరంలో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాక సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివిన అనేకమంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారు. నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాల గా, పీజీ కళాశాలగా కూడా ఎదిగింది. తొలుత ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉంది. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. హాస్టల్ వసతి, క్రీడా మైదానాలు, మంచి ప్రయోగశాలలు, ఆడిటోరియం వంటి అత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఈ కళాశాల కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో చదువులోనూ, క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తూ వస్తోంది. గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునా పలు రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# దూరదృష్టితోనే భూభారతి చట్టం

### -సాధాబైనామా ధరఖాస్తులకు పరిష్కారం
### -నిర్ణీతకాలంలో వారసత్వ పట్టాలు
### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలు, రైతులు భూ సమస్యలపై సరళాతరంగా తమ సమస్యలను పరిష్కరించేందుకు దూరదృష్టితోనే భూభారతి 2025 ఆర్‌వోఆర్ చట్టాన్ని తీసుకుని వచ్చిందని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతిచట్టంపై దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామం వద్ద వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో రైతులు, ప్రజలకు భూభారతిచట్టంపై అవగాహన సదస్సును రెవెన్యూ శాఖ అధికారులు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌ను పాల్గొన్నారు. సదస్సును ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ... గతంలో ఉన్న ధరణి పోర్టల్ ద్వారా అనేక భూ సమస్యలు అపరిశృతంగా ఉన్నాయని, ధరణి పోర్టల్ వల్ల వారసత్వం, సాధాబైనామా, అసైన్మెంట్ భూములు సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకుని వచ్చిందని, ఈ ఆర్‌వోఆర్ చట్టంలో 13 సెక్షన్‌లు ఉన్నాయని, సామాన్యులు భూ సమస్యలపై కోర్టుల చుట్టూ తిరగకుండా స్థానికంగానే సమస్య పరిష్కారం అయ్యేలా సరళతరంగా ఈ చట్టాన్ని రూపొందించారని, ప్రతి మండలానికి న్యాయ సహాయం చేయుటకు సిబ్బందిని కూడా నియమించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వర లో గ్రామస్థాయిలో మళ్ళీ రెవెన్యూ రికార్డుల నిర్వ హణ జరుగుతుందని, 2016 నుంచి ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రికార్డు నిర్వహణ నిలిపివేశారని, అంతా ఆన్‌లైన్‌లోనే నిర్వహణ జరిగేదని, దాని వల్ల అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి రైతులు భయాందోళనకు గురయ్యే సందర్భాలు ఎదరయ్యేయని, ఇకపై గ్రామస్థాయిలో భూ రికార్డుల నిర్వహణ జరుగుతుందని అన్నారు. అలాగే అసైన్డ్ భూముల రైతులకు భూ భారతి ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు. నిర్ణీత కాలంలో వారసత్వం ద్వారా సక్రమించే భూ సమస్యల పరిష్కారం కూడా త్వరిత గతిన నిర్ణీత కాలంలో జరిగేలా ఈ చట్టం రూపొందించబడిందని ఆయన రైతులకు, ప్రజలకు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ఆదివాసీలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, 1/70 చట్టానికి అనుగుణంగానే

భూభారతి చట్టం నిర్వహణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అలాగే వ్యవసాయంతో పాటు వ్యవసాయేతర భూములను కూడా రికార్డు నిర్వహణ జరుగుతుందని, ఆర్టీవో స్థాయి నుంచి ఆర్డీవో, కలెక్టర్ స్థాయి వరకు ఇక్కడే కలెక్టర్ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని అన్నారు. గతంలో భూ సమస్యలు ఉంటే ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో కూడా పరిష్కారాలు దొరికేవి కాదని, ఆర్‌టీఐలో ఎవరైనా ధరఖాస్తులు చేసుకుంటే వాటికి జవాబు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందని, గతంలో ధరణి పోర్టల్‌లో అనేక సమస్యలు రైతులు, ప్రజలు ఎదుర్కొన్నారని, వాటన్నింటికి సమస్యలు పరిష్కరించేలా దూరదృష్టితో భూభారతి ఆర్‌వోఆర్ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, త్వరలో గ్రామస్థాయిలో కూడా భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు .భూ సమస్యలపై ఒక్కొక్క అడుగు ముందుకేసి భావితరాల వారి కోసం దూరదృష్టితో భూభారతి చట్టం రూపొందించబడిందని, జిల్లా కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన ప్రజలకు ప్రొజెక్టర్ ద్వారా తెరపై చట్టంలో రూపొందించిన సెక్షన్ గురించి చూపిస్తూ ఒక్కొక్క సెక్షన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు.





### -భూభారతి చట్టం ప్రజలకు వరం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి 2025 ఆర్‌వోఆర్ చట్టం రైతులకు ప్రజలకు ఒక వరం లాంటిదని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. భూభారతి చట్టం వలన ఎవరికి ఉండదని, స్థానికంగానే తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని, ఆర్డీవో స్థాయి, కలెక్టర్ స్థాయిలో కూడా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, గతంలో వారసత్వం ద్వారా సక్రమించిన భూమి వారసత్వం సభ్యుల పేరున నమోదు కాక ఇప్పటికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటికి భూభారతి చట్టం పరిష్కారం చూపిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, భద్రాచలం మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ, పీఏసీఎస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో నవీన్‌కుమార్, పలువురు అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సింగరేణి విజయదుందుభి

### - అత్యుత్తమ పలితాలు సాధించిన మహిళా జూనియర్ కాలేజీ
### - అభినందించిన సీఎండీ బలరాం

**కొత్తగూడెం, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:**

మంగళవారం నాడు విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.0 7 సాధించి తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూనియర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బై.పి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పీ.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నశ్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

- సీఎండీ అభినందనలు...

సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థ ఛైర్మన్ శ్రీ ఎన్.బలరామ్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మరియు డైరెక్టర్ (పి. పి. మరియు పా) కే.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలియజేశారు.

# జడ్పీహెచ్ఎస్ నర్సాపురంకు ఫీడింగ్ హాస్టల్ మంజూరు

**-రూ.3.50కోట్లు నిధులు కేటాయింపు**
**-సైకిల్ పంచర్ కిట్లను సరఫరాకు చేస్తాం**
**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలం నర్సాపురంలో సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫీడింగ్ హాస్టల్ మంజూరు అయిందని, హాస్టల్ నిర్మాణానికి రూ.3.50కోట్లను ప్రభుత్వం కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ తెలియజేశారు. బుధవారం నర్సాపురంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... 2023లో పాఠశాలలోని బాలికలకు ప్రభుత్వం తరఫున ఇచ్చిన సైకిళ్లను గురించి, వాటి వల్ల కలిగిన ప్రయోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సైకిళ్ల పంపిణీ వలన సకాలంలో పాఠశాలకు హాజరవుతున్నామని, ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉందని విద్యార్థులు కలెక్టర్ కు బాలికలు తెలియజేశారు. సైకిలు వేసుకుని పాఠశాల యొక్క వస్తున్నప్పుడు మార్గమధ్యంలో సైకిల్ పంచర్ అవుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ పంచర్ పడినప్పుడు విద్యార్థులే వేసుకునే విధంగా పంచర్ కిట్లను కూడా ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు విద్యార్థులకు త్రాగునీటి వసతి లేకపోవటం వలన కలుగుతున్న ఇబ్బందులను మరియు శిథిలమైన బాలికల మరుగుదొడ్లను గురించి కూడా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ నేపథ్యంలో స్వయంగా కలెక్టర్ పాఠశాల మైదానం అంతా పరిశీలించి పురాతనమైన బావిని శుభ్రం చేసి బావిలో మోటార్ వేసి పాఠశాల అవసరాల నిమిత్తం వినియోగిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఇంకుడు గుంటలను పరిశీలించి రెండు ఎకరాల విస్తీర్ణంలో ఇంకుడు గుంటను ఎలా ఏర్పాటు చేయాలని అనేకసార్లు మీటింగ్లో ప్రస్తావించిన విషయాన్ని గ్రామ సెక్రటరీకు వివరించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానోపాధ్యాయిని అభ్యర్థన మేరకు పాఠశాల ఆవరణంలో ఉన్న మధ్యాహ్న భోజన వంటశాలను సమగ్రంగా పరిశీలించి వెంటనే వంటశాల రెండువైపులా వంట వండుకోటానికి అనుకూలంగా బేస్ మట్టం నిర్మించి దానిపై రేకుల షెడ్లను నిర్మించాలని వెంటనే స్థానిక ఐటిసి పిఎస్పీడీ సారపాక యాజమాన్యంకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా పాఠశాలలో మంచినీటి సౌకర్యార్థం కావలసిన ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం తల్లిదండ్రులతో విద్యార్థులతో మమేకమై ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చదవాలి దానివల్ల ఏమి ప్రయోజనాలు ఉన్నాయి అని వివరించారు. కాబట్టి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని... ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని, ఈ వేసవి కాలంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాలలో భౌతిక వనరుల రూపకల్పనలలో అదేవిధంగా పాఠశాల నిర్వహణ మరియు గుణాత్మకమైన విద్య సాధనలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్తో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ

**- తాండ్ర వినోద్ రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారంఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు. ఇక కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33 మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి చర్యలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సదస్సుని జయప్రదం చేయండి

**-10 కోట్ల గిరిజనుల హక్కులని కాపాడుకుందాం**
**-ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పిలుపు**

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :



భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న అడవి ముద్దు బిడ్డలు ఆదివాసీల హక్కులను కాపాడుకుందాం, ఈ హక్కుల పరిరక్షణకై ఈ నెల 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సదస్సు భద్రాచలంలో జరుగుతుందని దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ ల ఆవిష్కరణ చేశారు. భద్రాచలంలో బుధవారం జరిగిన ఆదివాసి ట్రైబల్ ఫోరం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో గిరిజనులు ఎన్నో వివిధ జాతులుగా ఉన్నారని, దట్టమైన అడవి ప్రాంతంలో కొంతమంది సమీప అడవి ప్రాంతంలో నివసిస్తున్నారని, దేశంలో 145 కోట్ల జనాభాలో 10 కోట్ల మంది ఆదివాసీలే ఉన్నారని అన్నారు. ఈ జనాభాలో 420 గిరిజన తెగలు ఉన్నాయని, ఇతర సామాజిక వర్గాలతో పోల్చినప్పుడు ఆర్థిక సామాజిక వెనకబడుతనం వీరికి ఎక్కువ ఉన్నది ఆర్థిక వనరులు ఎక్కువగా ఉన్న ఆర్థిక అభివృద్ధి తక్కువగా ఉందని, ఐదు ఆరో షెడ్యూల్ గిరిజన నివాస ప్రాంతాల్లో 80 ఖనిజాలు ఉన్నాయని, విస్తరణమైన భూభాగం జలవనులు అటవీ సంపద ఉందని వివరించారు. ఆదివాసుల కోసం అనేక చట్టాలను పిసా యాక్ట 1/70 లాంటివి ఉన్న అవి గిరిజనులకు ఉపయోగపడే విధంగా లేవని తెలిపారు. చట్టాలు ఉన్నవాడికి చుట్టాల క్రమంలో ఆదివాసీల హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తూ పాలకులే అటవీ ప్రాంతంలో ఆదివాసీలను వెల్లగొట్టడం కోసం దాడులు హత్యలు చేస్తున్నటువంటి పరిస్థితి నెలకొని ఉందని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో 83 రకాల సంపద వారి చేతిలో ఉంటే ఆ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం ప్రయత్నాలు కొనసాగిస్తోందని అన్నారు. ఆదివాసి గిరిజనుల హక్కుల కాపాడడం కోసం గతంలో ఈ ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం జాతీయ రాష్ట్ర నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేసుకుందని, ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిర్మాణం సదస్సును నిర్వహిస్తుందని, దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి, మేధావులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు మోకాల్ల రమేష్, సున్నం భూలక్ష్మి, తోట నాగమణి సతీష్, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.




# ఇష్టారీతిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

**-ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా ఎవరైనా ఇష్టారీతిన హోర్డింగ్‌లు కడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఇటీవల కాలంలో కొందరు రోడ్ల పక్కన, డివైడర్ల మధ్య ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కడుతున్నారని, ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమదాలు సంబవించే అవకాశం ఉందని, అంతేకాకుండా వర్షాలు, ఈదురుగాలులు నేపథ్యంలో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తెగిపోయి ప్రమాదాలు సంబవించే అవకాశాలు కూడా ఉన్నాయని, కాబట్టి గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి తీసుకున్న ప్రకారం వారు కేటాయించిన స్థలాల్లోనే ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇక నుంచి ఎవరైనా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలకు, ఇతర ప్రమాదాలకు కారకులయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన బ్యానర్లను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన, ప్రమాదాలకు కారణమయ్యేలా ఏర్పాటు చేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తప్పవని, అంతేకాకుండా ఆ ఫ్లెక్సీలు, హోర్డింగులు ప్రింటింగ్ చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మీ సేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ ఔదార్యం

**-18వ సారి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసిన వైనం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచల పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్‌లో గల ఉదయ హాస్పిటల్‌లో అశ్వాపురం మండలం రామచంద్రపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు, రైతు సంఘం నాయకులు కామ్రేడ్ బద్దం సెంబిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. రక్త పరిమళం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న తరుణంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి అనారోగ్యంతో బాధపడుతున్న సెంబిరెడ్డిని ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వహకులు, బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులకు ప్రగతి పత్రాలు పంపిణీ

సారపాక, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



సారపాక పంచాయతీ పరిధిలోని లెనిన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రగతి పత్రాలు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు తేజావత్ రమేష్ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో తమ పిల్లలను చదివించటం వలన క్రమశిక్షణతో పాటు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల తో విద్యాబోధన ఉంటుందని అన్నారు. ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా స్కూల్ డ్రెస్సులు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్త కాలు అందిస్తామని పేర్కొన్నారు. వేసవిలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు డి.హేమలక్ష్మి, తల్లిదండ్రులు రాఘవ, రఫీక్, పాషా, బీనా, లక్ష్మి, అనూష, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం ఎస్ఎంఎస్ ప్లాంట్‌పై దృష్టిపెట్టాలి

**- సీఐటీయూ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి.మధు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు పనులు చేస్తున్నారని, సింగరేణి సంస్థ యాజమాన్యం ఎస్ఎంఎస్ ప్లాంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. కార్మికుల అటెండెన్స్ పేరుతో తప్పుడు పద్ధతుల్లో ఎన్నో డబ్బులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ప్లాంట్ మేనేజర్, కాంట్రాక్టర్ కుమ్మక్కైయారని అన్నారు. అన్నింటా ఎస్ఎంఎస్ ప్లాంట్ అవినీతిమయంగా మారిందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, సత్రపల్లి సాంబశివరావులు పాల్గొన్నారు.

## ఈనెల 27న రజతోత్సవసభను విజయవంతం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :



ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్‌పార్టీ జరతోత్స వసభను విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, వట్టం రాంబాబు, బోశెట్టి రవి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, పప్పుల ప్రసాద్, రామకోటి, రంజిత్, ఉద్దండు, ముసుకోటి ప్రమీల, రమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ శాంతి ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :



జమ్మూకాశ్మీర్‌లో పౌరులపై జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా బీజేపీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు పట్టణంలో కొవ్వొత్తులతో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంపన సీతారామరాజు, బోగే చందర్‌రావు, ముత్యాల వెంకటేశ్వర్లు, ఈసాల వెంకటేశ్వర్లు, దుర్గారావు, రామకృష్ణ, లింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన జేసీ వేణుగోపాల్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :



మణుగూరు మండలంలో బుధవారం జేసీ వేణుగోపాల్‌రావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని లంకమల్లారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను. ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నమూనాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేత

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా స్థానిక జీఎం కార్యాలయంలో బుధవారం కారుణ్యనియమాకాల్లో భాగంగా ఇటీవల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన ఇద్దరు మహిళా అభ్యర్థులకు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా కారుణ్య నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం (ఐఈడీ) కె.వెంకట్‌రావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాగోపాల్, వి.కృష్ణంరాజు, ఏరియా అధికారులు కె.శ్రీనివాస్, వి.రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో ఎన్నో సమస్యలు

**- సీపీఎం మండల కార్యదర్శి సంత్రపల్లి సాంబశివరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23 :



ప్రజలు అనేక గ్రామాల్లో మంచి నీళ్ల కోసం ఇబ్బందులు పడుతన్నారని, సీపీఎం ఇంటింటి సర్వేలో ఎన్నో సమస్యలుప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని ఆ పార్టీ మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం, కోటకట్ట, కమలాపురం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో పాల్గొని మాట్లాడారు. మంచి నీటి సమస్యతో పాటు అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు. విద్యుత్ దీపాలు వంటి ఎన్నో రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నైనారపు నాగేశ్వరరావు, నాగేష్, దుర్గయ్య, సురేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.




## మీనాక్షి నటరాజన్ కలిసిన ఓరుగంటి

**- వినతిపత్రం అందచేసిన మండల అధ్యక్షులు బిక్షయ్య**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:



కాంగ్రెస్ పార్టీ బలోపేతం మరియు పార్టీ పునఃనిర్మాణంలో భాగంగా గత పదిహేను ఏళ్లుగా పార్టీకోసం అహర్నిశలు పాటుబడిన నాయకులు, కార్యకర్తలు ఎందరో తమ జీవితాలను పనంగా పెట్టి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి జిల్లా స్థాయిలలో చేసిన కృషిని అలాగే గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కేసులు, రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక ఒడిదుడుకులు సైతం భరించి, పార్టీకోసం పార్టీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొని రావడంలో క్రియాశీలకపాత్రను పోషించిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో ప్రజాపాలన, ప్రజాప్రభుత్వంలో తగు గుర్తింపునిచ్చేలా రాబోయే పార్టీ సంస్థాగత పదవులలో వారికి సముచితస్థానం కల్పించేలా తగుచర్యలు తీసుకొని కార్యకర్తల అభీష్టంమేరకు ముందుకుసాగాలని పినపాక నియోజకవర్గం కేంద్రంలో పైసాపైసా కూడబెట్టుకొని పార్టీ కార్యకర్తల కష్టంతో నిర్మించుకున్న మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం గా మార్చిన విషయం పై పార్టీపరంగా స్పందించగలరని, అట్టి విషయమై ఆత్మీయ తోడ్పాటు అదించగలరని హైదరాబాద్ లోని గాంధీభవన్ వేదికగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్, అధికారులు

పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 23:



మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పి ఏ సి ఎస్ పినపాక ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, డి ఎమ్ త్రినాదబాబు, డిసిఎస్ఓ రుక్మిణిదేవి, డిటి శివకుమార్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొంది లబ్ది పొందాలని సూచించారు. అదేవిధంగా స్థానిక సిబ్బంది రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని అకాలు అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న ధాన్యం తడవకుండా పట్టాల ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బంది రైతులు తీసుకువచ్చిన ధాన్యం శాతం చూసుకున్న తర్వాతే కంటాలు నిర్వహించి ధాన్యం తరలించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఇఓ సునీల్, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన అధికారులు

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 23:



మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన బండారు నరసింహయ్య,సరిత దంపతుల కుమారుడు నిఖిల్ కేదార్ ఈశ్వర్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 995/1000 స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిగా విద్యార్థిని అభినందనలు తెలుపుతూ ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావులు శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిఖిల్ స్టేట్ ద్వితీయ ర్యాంక్ సాధించటం గ్రామానికి, మండలానికి గర్వకారణంగా ఉందని,స్టేట్ ద్వితీయ ర్యాంక్ సాధనలో తల్లిదండ్రులు ప్రోత్సాహంతో పాటు విద్యార్థి చదువు పట్ల చూపించిన శ్రద్ధ ప్రతి ఒక్కరికి ఆదర్శమని, విద్యార్థులు అంకితభావంతో చదివినాట్లయితే ఉత్తమ ఫలితలను సాధించి తీరుతారన్నారు. గ్రామస్తులు సైతం విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ పెద్దలు కృష్ణమూర్తి,నరేంద్ర కొండేరు సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 23:



మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రభుత్వ ప్రాథమిక వైద్యాశాలను డిప్యూటీ డిఎంహెచ్ఓ చేతన్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అయన వైద్య శాలలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలకు సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు దుర్గ భవాని, వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా కె. కిరణ్ కుమార్

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:



తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా కె. కిరణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసీం నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో మొదటి అదనపు జడ్జిగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కొత్తగూడెం వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.అనంతరం కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్ కుమార్, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలకు బీరువా వితరణ

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



మండలంలోని ముత్తారపుకట్ట పాఠశాలకు దాతలు కిన్నెర మల్లేష్, యశోద దంపతులు బీరువా, ర్యాకులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబ్బాకుల రవి, ఉపాధ్యాయుడు ఆరెం రవికుమార్ లకు కి వితరణగా అందజేశారు. బుధవారం యంపీపీఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎస్ యంసి చైర్మన్ కుంజ రాంబాబుకృష్ణవేణి, పొడుగు పోషాలు ప్రియాంక, పొడుగు రాంబాబు లు కలిసి 3 ర్యాకులు పాఠశాలకు అందజేశారు. అనంతరం వారిని సన్మానించారు. అదేవిదంగా విద్యార్థులకు రాతపుస్తకాలు, తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, 5వ తరగతి పూర్తి చేసుకొని వెళుతున్న 7గురు విద్యార్థులకు ప్రత్యేక బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటి డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, ముత్తారపు కట్ట మాజీ సర్పంచ్ మంకిడీ కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్షిప్ కోసం ధరఖాస్తు చేసుకోండి

ఇల్లందు,అర్బన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల పిల్లలు మెరిట్ స్కాలర్షిప్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఏరియా జియం వీసం. కృష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 202425 విద్యా సంవత్సరానికి గాను, ఉద్యోగుల పిల్లలు నీట్/ ఎంసెట్, ఎన్ఐటి (జెఈఈ మెయిన్స్)/ ఏఐఐయంఎస్/ బిట్ శాట్ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, సంబంధిత విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందిన వారికి సింగరేణి సంస్థచే ప్రతి విద్యా సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ పొందుటకు ఉద్యోగులు సంబంధిత గని, విభాగాలలో దరఖాస్తుతో పాటు ర్యాంక్ కార్డు, అలాట్మెంట్ ఆర్డర్, అడ్మిషన్ కార్డు, ఫీజు చెల్లించిన రశీదు జరుతపరచాలని సూచించారు. ఎంసెట్/ నీట్ ప్రవేశ పరీక్షల్లో 2వేల నుంచి 8వేల లో ర్యాంక్ లోపు ఉన్న వారే అర్హులని పేర్కొన్నారు.

## డాక్టర్ సాయి చరిష్మకు ఘన సన్మానం..

### - వైద్య సేవలను కొనియాడిన ఎమ్మెల్యే కోరం..

ఇల్లెందుఅర్బన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మ ను బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రకృతి ఆరోగ్య మహాసభలు ఇల్లెందు పాత బస్టాండ్ అయితా కాంప్లెక్స్ లో ఘనంగా జరిగాయి. ఇల్లెందులో సీనియర్ జర్నలిస్ట్, మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు కూతురు సాయి చరిష్మ ఉన్నత వైద్య విద్యను అభ్యసించి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో తన వైద్య సేవలను అందిస్తున్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు అవార్డు గ్రహీత జయరాజ్, డిఎస్పీ ఎన్. చంద్రభాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి చరిష్మ సేవలను ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. చిన్న వయసులోనే ఉన్నత వైద్య విద్యను అభ్యసించి, మంచి అనుభవంతో ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందులో వైద్య సేవలను అందించడం అభినందనీయమని కొనియాడారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## స్కావెంజర్లకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

ఇల్లందు అర్బన్,ప్రభాతవార్త:



ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామ పంచాయతీలో పాఠశాల స్కావెంజర్లకు, స్వీపర్, గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అధికారి(ఎండిఓ)ధన్ సింగ్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి,రాష్ట్ర సహాయకార్యదర్శి ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న 7గురు స్కావెంజర్లకు 2024 జనవరి నుంచి జులై వరకు 6నెలల వేతనాలు,గ్రీన్ అంబాసిడర్లు ఇద్దరికీ 2024 ఫిబ్రవరి నుంచి 2024జూలై వరకు 6నెలల వేతనాను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ వారం రోజులలో పెండింగ్ వేతనాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు రావు,కార్మికులు పాల్గొన్నారు.

## ప్రాతినిధ్య సంఘ ప్రతినిధులతో ఏరియా స్థాయి మంత్లీ సమావేశం



ఇల్లందు, అర్బన్,ఏప్రిల్ 23, ప్రభాతవార్త :

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా, ఏరియా ప్రాతినిధ్య సంఘ ప్రతినిధుల మధ్య బుధవారం ఏరియా స్థాయి మంత్లీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్సియంఎల్ యు ఐఎన్టియుసి) ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు హాజరై ఇల్లందు ఏరియాలో పనిచేసే కార్మికులు వారి పని స్థలాలలో ఎదుర్కొనే పలు సమస్యలు, విన్నపాలను జియం వీసం. కృష్ణయ్య దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కారించాలని కోరారు. ఏరియా జియం స్పందించి సాధ్యమయ్యేంతవరకు ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, జెకె ఓసి పిఓ కృష్ణమోహన్, ఏజీయం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, డిజియం (సివిల్) రవికుమార్, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బండి రాము, అధికారులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఉగ్రదాడికి నిరసన గా పాల్వంచలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం**



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక దమ్మపేట సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జాతీయ జెండా లతో ర్యాలీ నిర్వహించినారు అనంతరం అంబేద్కర్ సెంటర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ తగలబెట్టారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు... నిన్న పాకిస్తానీ ఉగ్రవాదుల తూటాలకు బలైన భారతమాత ముద్దుబిడ్డలకు నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నాము. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము. టెర్రరిజం, టెర్రరిజానికి అండగా ఉన్న దేశం తప్పుకుంటూ మూల్యం చెల్లిస్తుంది. 370 ఆర్టికల్ రద్దు చేయబడిన తర్వాత ఇప్పుడిప్పుడే జమ్మూ కాశ్మీర్ ఊపిరి పీల్చుకొని స్వేచ్ఛ స్వాతంత్రాలు పొంది అభివృద్ధి జరుగుతుంది. కళ్ళుకుట్టి పాకిస్తాన్లో శాంతిభద్రతలు కాపాడుకోలేని ఆ ప్రభుత్వాలు భారతదేశంను అస్థిరపరచడానికి నీచమైన కుట్రలో భాగం ఈ దాడి అని అన్నారు మీరు హిందువులా ముస్లింలా అని అడిగి ఏరుకోరి మన బిడ్డల్ని చంపారు. మన వారి రక్తాన్ని కళ్ళజూసిన వారి అంతమే మన కర్తవ్యం ప్రపంచ దేశాలు అన్ని భారత్ కు మద్దతు ప్రకటించాయి. టెర్రరిజం ఎక్కడున్నా అంతం చేయాల్సిందే. మోడీ గారి నాయకత్వంలో 11 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్నాం. టెర్రరిస్ట్ దాడులు లేకుండా, బాంబుల తుపాకుల మోతలు లేకుండా దేశం ముందుకు పోతున్న తరుణంలో ఇలాంటి దుర్మార్గమైన చర్యకు తప్పకుండా మూల్యం చెల్లించక తప్పదు. ఈ పిరికిపందల చర్యను సంపూర్ణంగా ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, భట్టు నరేష్, మాదారపు లక్ష్మణ్, శాంపూరి నాగేంద్రబాబు, మాలోత్ ప్రశాంత్, వినయ్, పద్మ, నిల, మల్లికా, రాంబాబు, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు



**కొత్తగూడెం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి మరియు ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి, సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎం.ఎల్.ఎ గారి చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇకపై సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు

**- కార్మికుల డెజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు**

**- నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల కోరిక**

**కొత్తగూడెం, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో కేటగిరి1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 23వ తేదీన ఉత్తరులు జారీ చేసింది. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరి1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తు వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తే దారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. కనుక వీరిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం చేశారు. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు గా పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ కు కార్మికులు, కార్మిక సంఘాలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి.

# ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు రెండు వారాల పెండింగ్‌లో ఉన్న కూలీల బకాయిలను చెల్లించాలని భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, సేద తీరేందుకు టెంట్ సౌకర్యం లేక కూలీలు ఎండలోనే మండిపోతున్నారని పనిచేసిన పేమెంట్ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూలి డబ్బులు చెల్లించకపోవడంతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో అంకుబాబుకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యానాయక్. కవిత. కళ. చిట్టమ్మ. షిఫియా తదితరులు పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కెసిఆర్ దంపతులను భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుష్షు కల్పిస్తూ భగవంతుని దివ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, ఆత్మకమిటి మేజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ టైప్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హోలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెరుపు రమేష్, మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# కాశ్మీర్ హత్యాకాండను ఖండించిన మాస్‌లైన్

**దమ్మపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండను సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బుధవారం మాస్‌లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ కాశ్మీర్‌లో విహార యాత్రలకు వెళ్ళిన పర్యాటకులను అత్యంత దారుణంగా కాల్చిచంపడం బాధాకరమని అన్నారు. ఈ దాడిని మాస్‌లైన్ తీవ్రంగా ఖండిస్తుందని ఇదే క్రమంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సిపిఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలని, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, వెంకేశ్వరరావు, సూరిబాబు, మురళి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండిస్తూ పేటలో హిందూ సంఘాల ర్యాలీ




**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

జమ్ము కాశ్మీర్‌లో పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ మండల కేంద్రం అశ్వారావుటలో హిందు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్ నుండి ప్రధాన సెంటర్ మీదుగా కొవ్వొత్తులతో హిందు సంఘాలతో పాటు, పలు పార్టీలు, ప్రెస్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. వందేమాతరం నినాదాలు చేస్తూ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# వైభవంగా పొన్నెకల్లు నిర్మాలయ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత
- సామాజిక సేవా కార్యకర్తలకు ఘన సత్కారం
- విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు విద్యతోనే సాధ్యం
- కరస్పాండెంట్ నాగరాజు మంచాల




**కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పొన్నెకల్లు నిర్మాలయ స్కూల్ 22వ,వార్షికోత్సవ వేడుకలను బుధవారం కోలాహలంగా పం డుగ వాతావరణంలో నిర్వహించారు.స్కూల్ యాజమా న్యం,ఉపాధ్యాయులు,విద్యా ర్థులు,వారి తల్లిదండ్రులు వైభ వంగా నిర్వహించారు.పాఠశా ల కరస్పాండెంట్ నాగరాజు మంచాల ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యా ర్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాట ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరించాయి. విద్యార్థిని విద్యార్థులు ఆట,పాటలు,నృత్యాలు అబ్బురపరిచాయి.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు మంచాల,ట్రస్మా కామేపల్లి డివిజన్ ప్రెసిడెంట్ అమిరినేని దయానంద్ మాట్లా డుతూ విద్యార్థుల భవితకు పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరం అన్నా రు.విద్యార్థులకు ప్రతిభ పుర స్కారాలను అందజేశారు. సామాజిక సేవా కార్యకర్తలు గుంటి శామ్ సన్, లక్ష్మి నారా యణలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఘనంగా నిర్వహించిన ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల రాజన్ , ఉపాధ్యాయులు రామ చంద్రిక రాజన్,సితా రామ రాజన్, రాజీవ్, ఇంచార్జ్ భద్రు, బి.సంధ్య, యస్.సంధ్య,అమీష,యమున, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ భావజాలాన్ని స్థిరీకరించడమే బిఆర్ఎస్ లక్ష్యం

- అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన కెసిఆర్ పాలన
- మాయమాటల కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం
- జిల్లా నుండి భారీ జన సమీకరణ
- జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూదన్




**కారేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

తెలంగాణ భావజాలాన్ని స్థిరీకరించడమే భారతీయ రాష్ట్ర సమితి లక్ష్యమని 14 సంవత్సరాల పాటు కెసిఆర్ సారథ్యంలో వీరోచిత పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని ఖమ్మం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్ రావు అన్నారు. మండల కేంద్రమైన పల్లిలో కారేపల్లి లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ స్థాపించి 25సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్ వద్ద జరుగు ఆవిర్భావ పార్టీ దినోత్సవానికి భారీ సంఖ్యలో జిల్లా నుండి జన సమీకరణ చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేశామని 100 కార్లు ర్యాలీతో తరలి వెళుతున్నట్టు తెలిపారు. సభకు బయలుదేరేముందు ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సభలోనే అధినేత కెసిఆర్ పార్టీకి సంబంధించి దశా దిశా నిర్దేశించనున్నట్టు తెలిపారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చేపట్టిన సంస్కరణలు సంక్షేమ పథకాలు ఆవిష్కరణల ఫలితాలే నేడు తెలంగాణ అభివృద్ధికి మూల స్తంభాలుగా నిలిచాయన్నారు. రైతు భరోసా ఉచిత విద్యుత్తు సాగునీటి ప్రాజెక్టుకు నిధులు గురుకుల పాఠశాలలు మహిళా సంక్షేమ కార్యక్రమాలు లాంటి ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత బి ఆర్ఎస్ దే అన్నారు. ఎన్నో మాయమాటలు చెప్పి ఆచరణ సాధ్యం కానీ హామీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలలోనే చతికిల పడ్డదని ఎద్దేవా చేశారు. నేడు ప్రజా పాలన ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రజలు పునర్ ఆలోచనలో పడ్డారని గుర్తు చేశారు. అసమర్ధ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలే చరమగీతం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు .అసంపూర్తిగ పథకాల అమలుతో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు వారి ప్రభుత్వం తీరుపై వారే విమర్శించుకుంటున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ధైర్యంగా ప్రభుత్వ పాలన తీరుపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బాధ్యతాయుతంగా బి ఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష బాధ్యతను పోషిస్తుందన్నారు. రాబోయేది బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని కార్యకర్తలు గమనించాలన్నారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో ప్రభుత్వం చేస్తున్న పనులను కేటీఆర్ సమర్ధవంతంగా తిప్పి కొడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ రావూరి శ్రీనివాసరావు ధారావత్ మంగీలాల్ బత్తుల శ్రీనివాసరావు పిల్లి వెంకటేశ్వర్లు ముత్యాల వెంకట అప్పారావు రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీలో ఉద్యోగులు పాల్గొనాలి


**తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేది ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి టిఎన్జివో కార్యాలయం వరకు జరగబోయే బైక్ ర్యాలీలో పాల్గొనాలని కోరుతూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయితీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగులను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు టిఎన్జిఓ అధ్యక్షులు పెద్ద పుల్లయ్య, సిఐటియు నాయకులు వేణుగోపాల్, తల్లాడ ఎంపిడిఓ సురేష్, ఏసిడిపిఓ నవ్యశ్రీ, సిహెచ్ఓ జి. భాస్కర్, సూపరెండెంట్ వాణిశ్రీ, గ్రామ పంచాయితీ ఈఓ కృష్ణారావు, మధుకర్‌రెడ్డి, చెంపల రాజు తదితరులు పాల్గొన్నారు.



## తాటి దావీదుకు నివాళులర్పించిన మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు

**తల్లాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



మండల పరిధిలోని బాలపేట గ్రామానికి చెందిన తాటి దావీదు మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు దావీదు గృహాన్ని సందర్శించి దావీదు భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల మోహన్‌రావు, నాయకులు గొడ్ల వీరయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులున్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎల్కతుర్తి సభ

- సభకు పెద్దఎత్తున తరలిరావాలి: బానోతు మదన్‌లాల్

**వైరా,ఏప్రిల్23,ప్రభాతవార్త:**



ఈ నెల27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని, ఈ సభకు గ్రామగ్రామాన నుండి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. వైరాలో బుధవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఏప్రిల్27న టిఆర్ఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అన్నారు. బిఆర్ఎస్ సభకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, దిశా మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు కిషోర్, పారుపల్లి నాగం, ఆదూరి ప్రేమ్‌కుమార్, కామినేని శ్రీనివాసరావు, అయినాల కనకరత్నం, గుజ్జర్లపూడి దేవరాజు, తోటకూర వీరబాబుయాదవ్, షేక్ సైదా, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

**వైరా,ఏప్రిల్23,ప్రభాతవార్త:**

వైరాలోని బ్రాహ్మణపల్లి ఫిషరీస్ కాలనీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.12వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను బుదవారం అందజేశారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలను వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందించామని అన్నారు. జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు చొరవతో ఆర్థిక సహాయంతో పాఠశాలకు మైక్‌సెట్‌ను అందించామని అన్నారు. వైరా మండలంలో అనేక పాఠశాలలకు అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను ధాతలు ద్వారా క్లబ్ ద్వారా అందించామని తెలిపారు. మండలంలో పాఠశాలలకు పర్మినెంట్ ప్రాజెక్టులుగా బోర్లను అదేవిధంగా మండలంలో అనేక పాఠశాలలకు డిజిటల్ టివిలను అందించామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాఉలు వెలిశెట్టి నరినసంహారావు అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు, ఏఎపిసి చైర్మన్ రజిని, అంగన్‌వాడీ పాతిమా, ఉపాధ్యాయులు రామకృష్ణ, పోటు మధుసూదన్‌రావు, పాఠశాల సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు దిశా సర్వసభ్య సమావేశం: కలెక్టర్

కొత్తగూడెం, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



గురువారం 24వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

**- ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం**

కొత్తగూడెం, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):

గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరి కొసింగరేణి భవన్, ఏప్రిల్ 23 , 2025 తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్ మరియు మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది . తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడీఏ, ఎస్ డి ఏ లో 50 శాతం ) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ పియం) ఏప్రిల్ 23న ఈ సర్క్యులర్ ను జారీ చేశారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

తల్లాడ, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త



స్థానిక సిపిఎం ఆఫీస్‌లో పార్టీ మండల కమిటి సమావేశం బుధవారం నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు పెట్టుబడీదారుల అనుకూల విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు రైతులు, కూలీలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు అసంఘటిత కార్మికులు, బ్యాంకింగ్ రంగం, చిన్న మధ్య తరగతి ప్రజలు, చిరు వ్యాపారుల పన్నులతో పన్నుల భారాలతో తమ జీవన స్థితి గతులు మరింత దిగజారుతున్నాయని, ప్రజా సంఘాల సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ప్రజా సంఘాల సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఆ పిలుపు మన పార్టీ శ్రేణులందరూ పాల్గొని మద్దతు తెలిపి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, షేక్ నన్నేసాహెబ్, చల్లా నాగేశ్వరరావు, ముచ్చింతల చెన్నయ్య, ఐలూరి రామిరెడ్డి, పులి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్..

**- జి.ఎంకు కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటేషన్ ఉద్యోగులు**

సత్తుపల్లి ఏప్రిల్ 23 (ప్రభాతవార్త :



సింగరేణి స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం నుండి డిప్యూటేషన్ పై సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్న కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజుకు బుధవారం ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా డిప్యూటేషన్ ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించుటకు సహకరించిన కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు సత్తుపల్లి ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

కల్లూరు, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త:



జమ్మూకాశ్మీర్ పహల్ గాం సంఘటన లో ప్రాణాలు కోల్పోయిన హిందువులకు నివాళులు అర్పిస్తూ,మతం అడిగి మరి ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను తక్షణమే శిక్షించాలని కల్లూరు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ, గుండపునేని అనిల్ కుమార్, మండవ వెంకటరామిరెడ్డి, పానుగంటి కృష్ణయ్య, పుచ్చకాయల నాగేశ్వరరావు, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, పసుపులేటి సుబ్బారావు, వంగల శీను, కురివెళ్ల కృష్ణమాచారి, కల్లేపల్లి భీమరాజు, జల అప్పారావు, దేవర రమేష్ ,దేవుళ్ళ గోవర్ధన్, పిట్టల ప్రభాకర్, వీరయ్య, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

కల్లూరు, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త:



వేసవి సెలవులు వచ్చిన సందర్భముగా పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చెరువులు, కాలువల దగ్గరకు ఈతల కోసమని పిల్లలను పంపించవద్దని, పిల్లలు ఎటు వెళుతున్నారు ఏం చేస్తున్నారనేది గమనించాలన్నారు. మైనర్ పిల్లలకు టూ వీలర్స్ ఇవ్వొద్దని, ఎలక్ట్రికల్ వస్తువులకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉంచాలని కోరారు.. మిట్ట మధ్యాహ్నం ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లనివ్వకండి, వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది అన్నారు. పిల్లలు మానసికంగా, ఉల్లాసంగా ఉండటం కొరకు సాయంత్రం పూట రెండు గంటలు వారితో సరదాగా, సంతోషంగా గడపడానికి ప్రయత్నించండి అన్నారు. మీరు పని బిజీలో ఉండి పట్టించుకోకపోతే పిల్లలకు ఏదైనా ప్రమాదాలు జరిగిన తర్వాత రాదు కనుక మీ పిల్లల భవిష్యత్తు మి పైనే ఆధారపడి ఉంటుందని శీలం బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. హాలిడేస్ అంతా సరదాగా సాగిపోవాలని కోరారు.




## హిందువులపై దాడికి నిరసనగా శాంతి ర్యాలీ

**- సత్తుపల్లిలో కదం తొక్కిన హిందువులు**

**- ఉగ్రవాదుల్ని శిక్షించాలి...**

సత్తుపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త :



జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటక టూర్ కి వెళ్ళిన యాత్రికులపై దారుణంగా మతం పేరుతో హిందువులను హతమార్చిన ఉగ్రవాదులను శిక్షించాలని సత్తుపల్లి పట్టణంలో రాజకీయ పార్టీలకు అతీతంగా హిందువులు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. కశ్మీర్ లో హిందువుల పై జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ పట్టణంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ సంఘాల నాయకులు, హిందువులు సంఘటితంగా పెద్ద ఎత్తున హాజరై కోదండ రామాలయం నుంచి కాకర్లపల్లి రోడ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వందేమాతరం.. భారత్ మాతాకు జై...హిందువు ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. బస్టాండ్ రింగ్ సెంటర్ లో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ మతం ఏమిటో అడిగి హిందూ అని చెప్పగానే హతమార్చిన ఉగ్రవాదం నాశించాలంటు నినాదాలు చేశారు. సెక్యులర్ హిందువులు ఇప్పటికైనా కల్లుతెరవాలని, కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యుత్ ఉద్యోగుల పిల్లలు

**- అభినందించిన ఎస్ఈ మహేందర్**



కొత్తగూడెం, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):

జిల్లాలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. వారిని కొత్తగూడెం ఎస్ఈ గొట్టిముక్కల మహేందర్ అభినందించారు. కొత్తగూడెం ఏఈగా పనిచేస్తున్న నరసింహారావు కుమార్తె గ్రీష్మ 993 మార్కులతో రాష్ట్రంలో 2వ ర్యాంకు సాధించింది. లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ కుమార్తె భావన 988 మార్కులు, పాల్వంచ ఆర్టిజన్ యామిని కుమారుడు నిఖిల్ 974 మార్కులు, శ్రీదేవిపల్లి సబ్ డివిజన్‌లో డ్రైవర్‌గా ఉన్న బెంజిమెన్ కుమార్తె చారుశ్రీ 972 మార్కులు, చర్ల సెక్షన్ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా ఉన్న విజయ్‌కుమార్ కుమార్తె లావణ్య సంయుక్త 952 మార్కులు, కొత్తగూడెం ఏఈ ఎం. శ్రీనివాస్ కుమారుడు జోషి 920 మార్కులు సాధించారు. వీరిని ప్రత్యేకంగా ఎస్ఈ అభినందించి ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో డీఈలు నందయ్య, రంగస్వామి, ఏడీఈ రాంప్రసాద్, శశిరేఖ, ఏఏవో శ్రీలక్ష్మీలు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తప్పక చేయించాలి..

- అప్పుడే భూమిలో పోషకాల లెక్క తెలుస్తుంది
- ఏ మందులు ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుంది
- ప్రతి రైతు తప్పకుండా భూసార పరీక్ష చేయించాలి
- కిష్టాపురం, పోచారం గ్రామాలలో అవగాహన సదస్సు
- హాజరైన కూసుమంచి ఏడీఏ సరిత

కూసుమంచి, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :

భూసార పరీక్షలతో భూమిలో ఉన్న పోషక విలువలు తెలుస్తాయని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని కిష్టాపురం, పోచారం గ్రామాలలో వ్యవసాయ శాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ సరిత మాట్లాడుతూ భూసార పరీక్షలను ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని, దానినిబట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలను అందించాలి, ఏ ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. భూసార పరీక్ష విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ లీడ్ కో ఆర్డినేటర్ యశోద తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతిఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో వాణి, ఏఈఓలు ప్రియాంక, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.






# భూసమస్యల శాశ్విత పరిష్కారానికి భూ భారతి చట్టం

-ఎస్డీసి పాలేరు నియోజకవర్గం నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడి

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్తః



భూసమస్యలు శాశ్విత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంను అమలులోకి తెచ్చిందని ఎస్డీసి పాలేరు నియోజకవర్గం నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడించారు. గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో భూసమస్యల పరిష్కారానికి ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. బుధవారం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఆమె తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్డీసి పాలేరు నియోజకవర్గం నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి మాట్లాడుతూ భూ సమస్యలరు సంభందించి ధరఖాస్తుల ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్‌లు, ధరఖాస్తుదారులకు ఇస్తున్న రసీదులు, ఏయే సమస్యల పై ధరఖాస్తులు వస్తున్నాయనేది ఆమె పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు చేసుకున్న రైతులతో సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం పై ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవ్వరైనా ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టంలో ఉందని ఆమె తెలిపారు. బుద్దారం గ్రామంలో చేపట్టిన రెవూన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 69 ధరఖాస్తులు, గువ్వలగూడెం గ్రామానికి సంభందించి 63 ధరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ధరఖాస్తుదారులకు అధికారులు రసీదులు వెంటనే అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పుడితే అదృష్టంగా భావించాలి..

- కూసుమంచి తహసీల్దార్ కరుణ శ్రీ

కూసుమంచి, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :



ఆడబిడ్డ పుడితే అదృష్టంగా భావించాలని కూసుమంచి తహసీల్దార్ కరుణ శ్రీ అన్నారు. బుధవారం మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చిన బొల్లెద్దు సౌజన్య, రాహుల్ దంపతులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశానుసారం జిల్లాలో ఏ దంపతులకు ఇద్దరు ఆడబిడ్డలు పుడితే ఆఇంట్లో అధికారులంతా పండుగ చేయాలని సూచించారన్నారు. అందులో భాగంగానే తిరుమలాయపాలె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో కవిత సారధ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే పండుగ చేసి చూపించాలని సూచించారు. ఈ సందర్భంగా దంపతులను శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్లు ఉమ, రమాదేవి, సువర్చల, ఏఎన్ఎం ఉపేంద్రరాణి, అంగన్ వాడీ టీచర్లు ధనమ్మ, సలీమా, రమ, రేణుక, ఆశాలు, పంచాయతీ కార్యదర్శి దామోదర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో సత్తాను చాటి చెప్పిన మద్దులపల్లి విద్యార్థి వేణు

అభినందించిన జాలే శ్రీను యాదవ్

కామేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాత వార్త:



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి ఇంటర్ లో సత్తాను చాటి చెప్పాడు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థి పోలేబోయిన ముత్తయ్య కుమారుడు వేణు ఎంపీసీ లో 466 మార్కులు సాధించి స్టేట్ థర్డ్ ర్యాంక్ ను సాధించడం జరిగింది. దీంతో మండలానికి,గ్రామానికి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిన వేణు పేదరికం కారణంగా విద్యకు దూరమయ్యే పరిస్థితి గురుకులలో సీటు ఇప్పించి చదువుకు భరోసా కల్పించేలా చొరవ తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ ను తల్లిదండ్రు లు కలిసిన వెంటనే గురుకులం లో చేరిక సమయం ముగిసిన ప్పటికి ఇటీ విషయం ను గురుకుల ఎంజేపీ సెక్రటరీ సైదులు దృష్టికి జాలె శ్రీను యాదవ్ తీసుకెళ్లి ఆ విద్యార్థి పరిస్థితి గురించి తెలియజేసి అడ్మిషన్ ఇప్పించడం జరిగింది.జాలె శ్రీను యాదవ్ నమ్మకాన్ని ఎంజేపీ సెక్రటరీ సైదులు నమ్మకాన్ని తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలోనే థర్డ్ ర్యాంకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఖమ్మం జిల్లా మద్దులపల్లి గ్రామానికి చెందిన వేణు విద్యాబాషం చేసేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ పేదరికం కారణంగా ఇంటర్ లో రెండు నెలలు లేటుగా జాయిన్ అయి గురుకుల కళాశాలకు, రాష్ట్రానికి గ్రామానికి మంచి పేరు తెచ్చి అబ్బురపరిచారు.

# ముజ్జుగూడెంను సందర్శించిన ఆర్‌డివో నర్సింహరావు

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్తః



ఈ నెల 24వ తేదీన ముజ్జుగూడెం గ్రామంలో జరుగనున్న భూ భారతి చట్టం అవగాహనా సదస్సులో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. ఈ సదస్సును పురస్కరించుకుని బుధవారం ఖమ్మం ఆర్‌డివో నర్సింహరావు ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో జరుగనున్న రెవెన్యూ సదస్సు ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు వేగినాటి లక్ష్మీనర్సయ్య, అతన్నీరు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బిజేపి నేత నున్నా రవికుమార్

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్తః



నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ కుమారుడి వివాహంను పురస్కరించుకుని బుధవారం నూతన వధూవరులు సాయికుమార్, రమాదేవిలను బిజేపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా, మండల నాయకులు మన్నె కృష్ణారావు, భవనాసి దుర్గారావు, షేక్.షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసి చైర్మన్

నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్తః

నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ కుమారుడి వివాహంను పురస్కరించుకుని బుధవారం నూతన వధూవరులు సాయికుమార్, రమాదేవిలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నల్లిని మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.



# టార్గెట్ కర్రె గుట్టలు

**మావోయిస్టు స్థావరాలే లక్ష్యంగా బాంబు దాడులు**

**డ్రోన్లు హెలికాప్టర్లలో రాకెట్ లాంఛర్లుతో దాడి**

**నిమిషానికో బాంబు పేల్చుతున్న భద్రతా బలగాలు**

**రణరంగంగా మారిన కర్రె గుట్టలు**

**భద్రతా వలయంలో దండకారణ్యం**

**4 వేల మందితో ముప్పేట దాడి**

**గుట్టలను చుట్టుముట్టిన జవాన్లు**

**ఛత్తీస్‌గఢ్ తెలంగాణాకు రాకపోకలు నిలిపివేత**

**మీడియా పై ఆంక్షలు**

**భయాందోళనతో వణుతున్న ఛత్తీస్‌గఢ్ పల్లెలు...**



## "గుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు



చర్ల : ఏప్రిల్ 23,( ప్రభాతవార్త )

తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఆందోళన నెలకొంది. ములుగు జిల్లాలోని కర్రెగుట్టలలో మావోయిస్టులు అగ్రనేతలు ఉన్నారరన్న పక్క సమాచారంతో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఆపరేషన్ కగార్ లో భాగంగా టార్గెట్ కర్రెగుట్టలు లక్షంగా చేసుకొని సుమారు నాలుగు వేల మంది సిఆర్పీఎఫ్ డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా బలగాలకు కర్రెగుట్టలు చుట్టు మోహరించి సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. చత్తీస్ ఘడ్ లోని ఊసురు పూజరికాంకేర్ తెలంగాణలోని వాజేడు మండలం వరకు ఈ కర్రెగుట్టులు విస్తరించి ఉన్నాయి. దండకారణ్యంలోని అబూజ్ మఢ్ మాడ్ ఏరియాలను భద్రతా బలగాలు ఆధీనంలోకి తీసుకొని ఆ ప్రాంతంలో ఉధృతంగా దాడులు నిర్వహించడంతో వరుస ఎన్ కౌంటర్లు చోటుచేసుకొని మావోయిస్టులకు భారీ నష్టం జరిగింది. ఈ క్రమంలో అబూజ్ మఢ్ తర్వాత అత్యంత ఎత్తైన గుట్టలు గల కర్రె గుట్టలను సేఫ్ జోన్ గా ఎంచుకొని మావోయిస్టులు అక్కడ తలదాచుకున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. వాస్తవానికి కర్రెగుట్టల్లో మావోయిస్టులు ఉన్నట్లు నెలరోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నా ఆ ప్రాంతానికి వెళ్లి ఆపరేషన్ చేపట్టడం భద్రతా బలగాలకు పెను సవాల్ మారింది. మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత పిఎల్ జి ఏ కమాండర్ హిడ్మా కూడా అక్కడే ఉండవచ్చని కేంద్ర నిఘా వర్గాలు సైతం రూఢీకి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆపరేషన్ కర్రెగుట్టలకు ప్లాన్ వేసి పధకం ప్రకారం మావోయిస్టులను మట్టుపెట్టేందుకు టార్గట్ చేసారు.

### కర్రెగుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు

మావోయిస్టులకు సేఫ్ జోన్ అయిన అబూజ్ మఢ్ తర్వాత అంత్యంత సేఫ్ జోన్ అయిన కర్రెగుట్టలను భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. చత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ నారాయణ్ పూర్ కాంకేర్ సుకుమా దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ సిఆర్పీఎఫ్ కోబ్రా ఎస్టీఎఫ్ బిఎస్ ఎఫ్ జవాన్లకు చెందిన సుమారు 4 వేల మంది బలగాలు కర్రెగుట్టలను చుట్టుముట్టాయి. భద్రతా బలగాలు పామేడు కొండపల్లి జీడిపల్లి బీమారంపాడు పూజరికాంకేర్ నంబి ఊసూరు బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున బలగాలు కర్రెగుట్టల బాటపట్టాయి. మంగళవారం ఉదయం నుండి భద్రతా బలగాలు అడవి బాటపట్టాయి...

### మావోయిస్టు స్ధావరాలే లక్షంగా బాంబు దాడులు..

ఆపరేషన్ కర్రెగుట్టలు చేపట్టిన భద్రతా బలగాలు సాటిలైట్ ఇమేజింగ్ సిస్టం ద్వారా మావోయిస్టు స్ధావరాలను గుర్తించి హెలికాప్టర్ డ్రోన్ల సహాయంతో బాంబు దాడులు చేస్తున్నారు.

### నిమిషాల వ్యవధిలో బాంబుల వర్షం..

కర్రెగుట్టల్లోని మావోయిస్టు స్ధావరాలపై డ్రోన్లతో నిమిషాల వ్యవధిలో బాంబుల వర్షం కురిపిస్తున్నారు. కర్రెగుట్టలపై భద్రతా బలగాలు భారీగా మోహరించారన్న సమాచారం ఆ ప్రాంతానికి కవరేజ్ కి వెళ్లిన మీడియాకు ఆంక్షలు విధించారు. తెలంగాణా సరిహద్దులోని పుసుగుప్ప దాటి చత్తీస్‌గఢ్ లోని బీమారంపాడులో నూతనంగా నిర్మంచిన బేస్ క్యాంపుకు చేరుకోగానే క్యాంపు వద్ద పాహరాకాస్తున్న జవాన్లు మీడియాపై ఆంక్షలు విధించారు. అటుగా కర్రెగుట్టలు పైపు వెళ్లవద్దని వాదించారు. ఇప్పటికే అటవీప్రాంతంలోని గ్రామస్తులను ఇళ్లకే పరిమితం చేసామని ఎవ్వరినీ లోనికి అనుమతించేది లేదని ఉన్నతాధికారుల అదేశాలు పాటించాలని వెనుదిరిగి వెళ్లాలని హుకుం జారీచేసారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉన్న మీడియా బృందానికి గుట్టల్లో డ్రోన్ల బాంబు దాడులు శబ్ధాలు ఆ ప్రాంతం దద్దరిల్లింది అటుగా వెళ్తున్న గ్రామస్తులను సైతం అడ్డుకున్నారు అంటే కర్రిగుట్టల్లో ఎటువంటి పరిస్థితి నెలకొని ఉన్నదో అర్ధం అవుతుంది.

### రణరంగంగా మారిన దండకారణ్యం..

మావోయిస్టు అగ్రనేతలే లక్షంగా జరుగుతున్న దాడులతో దండకారణ్యంలో రణరంగంగా మారింది. ఎటువైపు నుండి బాంబులు పడతాయో అన్న ఆందోళన ఏజన్సీ ప్రజల్లో నెలకొంది..

### 4 వేల బలగాలతో ముప్పేట దాడి..

కర్రిగుట్టలే లక్షంగా చేసుకొని సుమారు 4 వేల బలగాలతో ముప్పేట దాడి చేస్తున్న ప్రధానంగా భద్రతా బలగాలు ఊసూరు బ్లాకు నుండి నంబి మజ్జూరు కొత్తపల్లి గ్రామల నుండి కర్రెగుట్టలను చుట్టుముట్టి దాడులు చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి సరిహద్దలను ద్రిగ్భందనం చేసిన బలగాలు కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. నాలుగు వైపుల నుండి బాంబుల వర్షం కురిపిస్తు డ్రోన్లతో రాకెట్ లాంఛర్లను పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. గడ్డల్లో ఉన్న మావోయిస్టు లను చెల్లాచెదురు చేస్తే క్రిందకు దిగే అవకాశం ఉందని గుట్టల క్రింద బలగాలు మాటువేసాయి. మరోపైపు మావోలు అమర్చిన మందుపాతరను నిర్వీర్యం చేస్తు బలగాలు ముందుకు సాగుతుండటంతో ఆ ప్రాంతం యుద్ధ వాతావరణాన్ని తలపిస్తుంది.

### టార్గెట్ అగ్రనేతలు...

మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత మాడ్వి హిడ్మా ఆలియాస్ సంతోష్ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి దామోదర్ తోపాటు కేంద్రకమిటీ సభ్యులు అక్కడ ఉన్నరని నిఘా వర్గాల సమాచారం మేరకు చత్తీస్‌గఢ్ తెలంగాణా పొలీస్ ఉన్నతాధికారులు పధకం ప్రకారమే దాడులకు హ్యూహాలు రచించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే భారీగా తరలివెళ్లిన సాయుధ బలగాలకు కేంద్ర ఇంటిలిజెన్సీ వర్గాలు దిశానిర్దేశం చేస్తూ ఎప్పటికప్పుడు బలగాలను అప్రమత్తం చేస్తున్నారు. ఐదురోజులపాటు ఈ ఆపరేషన్ చేపట్టనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది..

### ఎదురు కాల్పులు నిలిపివేయాలి : మానవ హక్కుల సంఘాలు

కర్రెగుట్టల్లో మోహరించిన భద్రతా బలగాలను వెనక్కి పిలవాలని మావోయిస్టు కేంద్ర నాయకత్వం ఇప్పటికే కాల్పుల విరమణ ప్రకటించి చర్చలకు సిద్ధమైన నేపద్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పులను నిలిపివేసి చర్చలకు ఆహ్వానించాలని హైదరాబాద్ వేదికగా మంగళవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కోరిన విషయం తెలిసింది. అయితే కేంద్ర హోం మంత్రి అమిత్ షా చత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శర్మలు మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపొవాలని సూచించిన విషయం తెలిసిందే. లేదంటే అనుకున్న టైమ్ 2026 మార్చి 31 కల్లా మావోయిస్టులను ఏరివేస్తామని మారోమారు స్పష్టం చేసారు. తాజా పరిస్థితులను బట్టి చూస్తే మావోలతో ఎటువంటి చర్చలు ఉండవని స్పష్టం అవుతుంది.. కర్రెగుట్టల్లో నెలకొన్న తాజా సంఘటనలను చూస్తుంటే భయాందోళన నెలకొంది. ఎటు నుండి ఏం వార్త వినాల్సి వస్తుందో అని సర్వత్రా ఆందోళన నెలకొంది..

# పెహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

**- ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్ష**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:

పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహొల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహారిం ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

**- కలెక్టర్ ని కలిసిన సింగరేణి అధికారులు**



కొత్తగూడెం, ఏప్రిల్ 23 – ప్రభాతవార్త:

మణుగూరు సింగరేణి అధికారులు బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మండలం లో ఉన్న అన్నారం విలేజ్ నందు తిమారెడ్డి కుంట పూడిక తీత పనికి కలెక్టర్‌ని కలిసి ప్రభుత్వంతో 70.83 లక్షలు కు గాను ఎం ఓ యు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలను కలిపిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం, మోలిక వసతీలు తదితర అనేకమైనటువంటి సధుపా యాలు ప్రజలకు కలిపిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.